

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

సోమవారం, 21 జూలై 2025

పేజీలు 12







# జోరుగా మత్తు మందుల విక్రయం



- తూర్పు మంత్రంగా ఔషధ నియంత్రణ శాఖ తనిఖీలు
- గడువు తీరిన మందులు కూడా చలామణిలోకి..
- దాడులకు సంబంధించి ముందే సమాచారం
- మెడికల్ స్టోర్స్ ఏర్పాటుకు అనుమతులు రెన్యూవల్సుకు భారీగా వసూళ్ల పర్వం
- అక్రమ వసూళ్లలో ప్రతి చోట ఓ యజమానే కీలకపాత్ర

మిగతా 4లో




# కాసుల కమిట్మెంట్!

రకరకాలుగా ఆగని ఫీజుల దోపిడీ

అటకెక్కిన నాణ్యమైన విద్య మౌలిక వసతులు

కార్పొరేట్ ప్రైవేట్ దోపిడీపై విద్యాధికారుల వెనకడుగు

విద్యా నిబంధనలకు నిలువునా పాతర

03














మృతి చెందిన దంపతుల ఫైల్ ఫోటో

# మరవకొమ్మ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

### గుమ్మేపల్లి గ్రామానికి చెందిన దంపతులు మృతి

### ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్న స్పందించని అధికారులు,ప్రజా ప్రతినిధులు...!

శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల మండలం మరవ కొమ్మ క్రాస్ వద్ద బైకును కారు ఢీకొన్న ప్రమాదం లో భార్య,భర్తలు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది.వివరాల మేరకు శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామానికి చెందిన రఘునాథరెడ్డి(53)ఆయన భార్య సావిత్రమ్మ(47)గా గుర్తించారు.వారు కొన్ని సంవత్సరాల క్రితం తాడిపత్రి చేరి అక్కడే నివసిస్తున్నారు.అయితే వారు శివపురంలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లిని దర్శించుకుని వారి స్వగ్రామం గుమ్మేపల్లి గ్రామానికి వారి స్కూటీలో బయలుదేరారు.రహదారి విస్తరణలో భాగంగా అధికారులు

మిగతా 2లో






## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన పయ్యావుల శ్రీనివాసులు

**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలం చోళ సముద్రం గ్రామపంచాయతీలోని చోళ సముద్రం గ్రామానికి చెందిన కమ్మ భాస్కర్, హరిజన. పెన్నోబులేసు వివిధ కారణాల చేత ఆపరేషన్ చేయించుకున్న వారికీ సీఎం రిలీఫ్ ఫండ్ కింద పయ్యావుల శ్రీనివాసులు వారి స్వ గృహంలో చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. గ్రామ టిడిపి నాయకుల ద్వారా పయ్యావుల సోదరులు అండతో ఆ రెండు కుటుంబాలకి ఆర్థికంగా మెరుగుపడాలని అతి తొందరగా వారికి చెక్కుల రూపంలో ఉరవకొండ నియోజకవర్గం సీనియర్ నాయకులు పయ్యావుల. శ్రీనివాసులు చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేయడం జరిగినది. అందుకుగానుచోళ సముద్రం గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఆర్థిక సహాయము పొందిన కుటుంబాలు అందరూ సంతోషపడుతూ పయ్యావుల సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా అరవకూరులో మొహారం వేడుకలు..



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలం అరవకూరు గ్రామంలో మొహారం వేడుకలు చాలా ఘనంగా జరిగాయి.. ఈ సందర్భంగా గ్రామం ప్రజలు మాట్లాడుతూ..అరవకూరు గ్రామంలో పెద్ద పీర్లపండుగా చిన్న పీర్లపండుగా రెండు వేరువేరుగా అగ్ని గుండాలు ఉన్నాయి అని. ప్రతి సంవత్సరం విడివిడిగా రెండు పండుగ లు జరుగుతాయి అని తెలిపారు..కాకపోతే 23 సంవత్సరాలు తర్వాత రెండు పండుగ లు కలిపి ఈ సంవత్సరం చేయడం తో ప్రతి ఇంటికి బంధువులు పుట్టింటి ఆడపిల్లల రావడం చాలా సంతోషకరమైన విషయం అని తెలిపారు. స్వాములు నాగుల దేవుడు కుళ్ళాయి స్వామి.కాసిం స్వామి.చిన్న లాల్ స్వామి.పెద్ద లాల్ స్వామి.కదిరయ్య స్వామి.బొడ్డు స్వామి. కుడేరు స్వామి. ఊసేన్ స్వామి తదితర స్వామి లు..ఉన్నాయి అని గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో పండుగ జరుగుతుంది అని తెలిపారు. శనివారం రాత్రి పానకలు.ఆదివారం ఉదయం అగ్ని గుండం లో దిగడం కార్యక్రమం సాయంత్రం జలదికి వెళ్లడం జరిగింది అని తెలిపారు.

## నేత్ర వైద్యాధికారికి ఘన సన్మానం



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం కోన రోడ్డు జేఎం సమావేశ భవనమునందు ఆదివారం నేత్ర వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన గాదిరాజు మధుసూదన రాజునకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా కు చెందిన గాదిరాజు మధుసూదన రాజు మాట్లాడుతూ రాయల సీమలో ప్రాంతంలో తాను చేసిన సేవలకు ప్రశంస లందుకోవటం, ప్రాంతాలకు అతీతంగా తాను నిర్వర్తించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించినట్లు, సమాజంలో వైద్య వృత్తి మహోన్నతమైనదని వృత్తిలో భాగంగా ప్రజలకు అనేక సేవలు చేయడం అద్భుతం అని ఆయన అన్నారు. రాయల చెరువు లయన్స్ క్లబ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, ఉద్యోగులు ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఆయనను ఆయన సతీమణి డా సునీతను పూలమాలలతోను శాలువాలతోను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రవి ప్రసాద్, శేఖర్, లక్ష్మీ నారాయణ, ఉపాధ్యాయులు సర్వేశ్వర రెడ్డీ, నబీరసూల్, సీనియర్ చేనేత కార్మికనేత నీలూరు లక్ష్మయ్య వైద్యాధికారులు డా. పరమేశ్వర్, డా ప్రవీణ్ వైద్య సిబ్బంది, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కళ్లకు గంతలతో 8వ రోజు కొనసాగిన మున్సిపల్ కార్మికుల సమ్మె



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, సమస్యల పరిష్కారం కోరుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె 8వ రోజు కొనసాగింది. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లికార్జున ఆధ్వర్యంలో ఆదివారం వారు స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం ముందు కళ్లకు నల్లరిబ్బన్ తో గంతలు కట్టుకుని, మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లికార్జున మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని పలుమార్లు విన్నవించినా మున్సిపల్ అధికారులు గాని, ప్రభుత్వం గాని స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. జనాభాకు అనుగుణంగా సిబ్బందిని నియమించక పోవడంతో ఉన్న కార్మికులకు పనిఒత్తిడి కూడా అధికమైందన్నారు. 8 రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. కావున మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఛలో విజయవాడ బాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. అలాగే మున్సిపల్ కార్మికుల పై దురుసుగా ప్రవర్తించి, మున్సిపల్ కార్మికులు ఆత్మహత్యకు పాల్పడేలా వ్యవహరిస్తున్న నూజివీడు మున్సిపల్ కమీషనర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని మున్సిపల్ కార్మికులు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ మున్సిపల్ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తిప్పేరుద్రతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## పోలీసుల విధులకు ఆటంకం కల్గించిన ఇద్దరిపై కేసు నమోదు

### అనంతపురం త్రీటౌన్ సి.ఐ శాంతిలాల్



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** బ్లూకోల్ట్స్ సిబ్బంది విధులకు ఆటంకం కల్గించిన ఇద్దరిపై కేసు నమోదు చేశామని అనంతపురం త్రీటౌన్ సి.ఐ శాంతిలాల్ తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో స్థానిక గుత్తి రోడ్డు సమీపంలో ఓపెన్ డ్రింకింగ్ చేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. వెంటనే... బ్లూకోల్ట్స్ విధులలో వున్న కానిస్టేబుల్ గంగరాజు హోంగార్డ్ రామాంజినేయులు ఆ ప్రదేశానికి వెళ్లారు. బుక్కరాయసముద్రం మండలం ఎల్బీనగర్ కు చెందిన షేక్ షఫీ, షేక్ టిప్పు సుల్తాన్ లు బహిరంగంగా మద్యం సేవిస్తుండటాన్ని పోలీసులు గమనించారన్నారు. చట్ట వ్యతిరేకమని ఓపెన్ డ్రింకింగ్ చేయరాదని పోలీసులు సూచించారు. పెడచెవిన పెట్టడమే కాకుండా బ్లూకోల్ట్స్ సిబ్బంది విధులకు ఆ ఇద్దరు ఆటంకం కల్గించారన్నారు. ఈక్రమంలో ...షేక్ షఫీ, షేక్ టిప్పు సుల్తాన్ లపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు.

## కాలవ గట్టుమీద జారిపడిన వ్యక్తి మృతి


(ఫైల్ ఫోటో)

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** తన పొలంలో పనులు చేయడానికి వెళుతూ కాలవ గట్టుమీద నుండి జారిపడిన కెంచానపల్లి గ్రామానికి చెందిన హొస్పేట్ ఆంజనేయులు (40) అనే వ్యక్తి అనంతపురం సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, ఆదివారం తెల్లవారుఝామున మృతి చెందాడు. బంధువులు తెలిపిన వివరాల మేరకు ఈ నెల 16వ తేదీన పొలం పనుల నిమిత్తం వ్యవసాయ తోటలోకి వెళ్లిన ఆంజనేయలు చెరువు పక్కనే ఉన్న కాలవ గట్టుమీద నుండి జారిపడ్డాడు. అటుగా వెళుతున్న రైతులు గమనించగా, ఆంజనేయులు అపస్మారక స్థితికి చేరాడు. వెంటనే ఆ రైతులు బంధువులకు సమాచారం ఇచ్చి, అనంతపురం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న ఆంజనేయులు ఆదివారం తెల్లవారుఝామున మృతి చెందినట్లు తెలిపారు. కాగా ఆంజనేయులు ఇంతవరకు పెళ్లి చేసుకోలేదని తెలిపారు. తల్లి చిన్నమారెక్క కూడా ముదిమి వయసులో నడవలేని స్థితిలో ఉంది. కుమారుడే ఆమెకు వంట, వార్పు చేస్తూ, చేదోడుగా ఉండేవాడని బంధువులు తెలిపారు. బంధువులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.





## మరవకొమ్మ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

▸▸ మొదటి పేజీ తరువాయి

శింగనమలకు పోవడానికి చెరువు వద్ద రహదారి లేకుండా చేశారు.కేవలం అనంతపురం నుండి వచ్చే వాహనాలు మాత్రమే శింగనమల రహదారిలో కలుస్తాయి.దీంతో రఘునాథరెడ్డి దంపతులు శింగనమల క్రాసు వద్దకు రాగా అక్కడ రహదారి దాటుకుని పోవడానికి లేకపోవడంతో దిక్కు తెలియక వారు అదే దారిలో యూటర్న్ తీసుకుని వస్తుండగా తాడిపత్రి నుండి అనంతపురంనకు వెలుతున్న కారు వారి స్కూటీని ఢీకొనడంతో రఘునాథరెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా సావిత్రమ్మ తీవ్రంగా గాయపడగా అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించగా అక్కడి మృతి చెందారు.దీంతో గుమ్మేపల్లి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ విజయ్ కుమార్ తెలియజేశారు.

**ఇప్పటికైనా స్పందించేరా....?**

శింగనమల మరవకొమ్మ క్రాస్ వద్ద ఫ్లైఓవర్ లేకపోవడంతో ప్రజల ప్రాణాలకు పెను ప్రమాదంగా మారిందని నేటి దినపత్రిక సూర్య మేజర్ న్యూస్ తో ముందుగానే హెచ్చరించడం జరిగింది.అయితే వార్త వచ్చినప్పుడు అధికారులు,ప్రజా ప్రతినిధులు హడావుడి చేయడం తప్ప చేసిందేమి లేదు.కనీసం అక్కడ చిన్నపాటి బ్రిడ్జి నిర్మించి వున్న ఈరోజు గుమ్మేపల్లి రఘునాథరెడ్డి,సావిత్రమ్మ దంపతులు ప్రాణాలతో బయటపడేవారని మండల వాసులు చర్చించుకుంటున్నారు.ఇంతపెద్ద మండలం శింగనమల నియోజకవర్గంనకు దారి లేకుండా కనీసం సిక్స్ వే నుంచి శింగనమలకు పోవడానికి చిన్నపాటి బ్రిడ్జి కూడా నిర్మించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన రోడ్డు కాంట్రాక్టర్లపై కనీస చర్యలు తీసుకునే స్థితి కూడా లేక పోవడం దురదృష్టకరమని మండల వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మరీ ఈరోజు దంపతులు ప్రాణాలు పోగొట్టుకున్న పాపం ఎవరిది.మరి తిరిగి వారి ప్రాణాలు వారికి తెచ్చించే శక్తి ఏవరికైనా వుందా..కనీసం ఇప్పుడైనా స్పందించి బ్రిడ్జి నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలని మండల ప్రజలు అధికారులకు,ప్రజా ప్రతినిధులకు,రోడ్డు కాంట్రాక్టర్లకు, రోడ్డు ఇంజనీర్లకు చేతులెత్తి నమస్కరిస్తున్నారు.

## ఎర్రగుడి గ్రామంలో ముగిసిన చిన్న పీర్ల పండుగ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మతసామరస్యానికి ప్రతీక అయినా మొహరం వేడుకల్లో భాగంగా ఎర్రగుడి గ్రామంలో ఆదివారం చిన్నపీర్ల దేవుళ్ళు జలిదికి పోవడం తో మొహరం వేడుకలు ఘనంగా ముగిసాయి. శనివారము రాత్రి పెద్ద సరిగెత్తు కార్యక్రమంలో భాగంగా రాత్రి 11 గంటల వరకు అధిక భక్తులు పాల్గొని చెక్కర చదివింపులు, పీర్ల స్వాములు ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. ం. పీర్లస్వామివారకి ప్రత్యేకంగా అలంకరణలతో తెల్లవారుజా మున పురవీధుల గుండా భక్తులకు దర్శనమిస్తూ అగ్నిగుండ ప్రవేశం నిర్వహించారు. ఆదివార ము సాయంత్రం తప్పెట్లతో మేళ తాళాలతో యువకులు సావ్ సేన్ అలాయి ఆడుతూ భక్తుల నడుమదేవుళ్ళు ముజావర్ల చేత పూజలు అందుకుంటూ జలదికి వెళ్లడంతో మొహరం వేడుకలు ఘనంగా ముగిసాయి.

## 3600 అడుగుల జాతీయ పతాక ప్రదర్శన



**రొద్దం, మేజర్ న్యూస్ :** విజయవాడ, ఒంగోలులో, 3600 అడుగుల జాతీయ పతాకాన్ని సోమవారం ప్రదర్శించడం జరుగుతుందని స్థానిక దొంతి లక్ష్మీనారాయణ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ నైతికత, దేశభక్తి భావనను ప్రోత్సహించే ఉద్దేశంతో జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తున్నామని అన్నారు. గత 17సంవత్సరాలుగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని 590 అడుగుల జాతీయ పతాకాన్ని ప్రారంభించి 3600 అడుగుల వరకు రూపొందించామన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆహ్వానం మేరకు విజయవాడకు బయలుదేరుతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అశ్వత్ నారాయణ, మాజీ ఎంపీటీసీ చెన్నకేశవులు, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పులకుర్తి పాఠశాల భవన నిర్మాణాలు పూర్తయ్యేది ఎన్నడూ?





## పునాది దశలోనే ఆగిపోయిన పాఠశాల నిర్మాణం

## కూటమి ప్రభుత్వంలోనైనా ముందుకు సాగేనా?

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని పులకుర్తి ఉన్నత పాఠశాల భవన నిర్మాణాలు నాలుగేళ్లుగా అర్ధాంతరంగా ఆగిపోయాయి.. ఇక్కడ పాఠశాలలో ఆరు అదనపు గదులు నిర్మాణాలకు 2022-2023 సంవత్సరంలో నాడు- నేడు రెండో విడత కింద ప్రభుత్వం రూ. 78 లక్షలు కేటాయించింది. ఈ పనులు దాదాపు నాలుగేళ్లుగా అర్ధాంతరంగా ఆగిపోయాయి. పాఠశాలలో 6 నుంచి పదో తరగతి వరకు దాదాపుగా 200 మంది విద్యార్థులు ఉన్నారు. ఇక్కడ మూడు గదులు మాత్రమే వాడుకంలో అందుబాటులో ఉన్నాయి. అందులోనే ఆఫీస్ రూము, స్టోర్, తదితర గదులు మాత్రమే ఉన్నాయి. దీంతో విద్యార్థులకు బోధన కష్టంగా మారింది. ఆరుబయట చెట్ల కిందనే విద్యార్థులకు విద్యను ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. గత నాలుగేళ్ల కావస్తున్న బేస్మెంట్ దశలో ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వంలో అయినా పాఠశాల భవనం నిర్మాణాలు పూర్తయితాయ అనే సందిగ్ధంలో విద్యార్థులు ఉన్నారు. నూతన భవన నిర్మాణాలు పూర్తి చేయాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో నిర్మాణ ముందుకు పోకపోవడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పలుమార్లు మండల అధికారులకు విద్యార్థులు తల్లిదండ్రులు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని అర్ధాంతరంగా ఆగిపోయిన పాఠశాల భవన నిర్మాణాలను పూర్తి చేయాలని విద్యార్థులు కోరుతున్నారు..

# కాసుల కమిట్మెంట్!




**శింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్:** సింగనమల నియోజకవర్గంలోని నార్పల పరిధిలో కార్పొరేట్ ప్రైవేట్ విద్య వ్యవస్థలో జరుగుతున్న దోపిడీ పర్వాన్ని మేజర్ న్యూస్ నేటి దినపత్రిక సూర్య ఓ రెండు వరస కథనాలను ప్రచురించింది. జూన్ 19న విద్యా వ్యవస్థలో ప్రైవేట్ కార్పొరేట్ దోపిడీ, జూన్ 26న ప్రైవేటుకు వేళాయె అంటూ మరో కథనాన్ని ప్రశ్నించాము. అయితే గుమ్మడికాయల దొంగలు అంటే భుజాల తడుపుకున్నట్లుగా దోపిడీ చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ ఉన్నత అధికారులు వారితో లాలూచీ పడినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. విద్యా వ్యవస్థ నిబంధనలకు వ్యతిరేకంగా నార్పల పరిధిలో విద్యా వ్యవస్థ నడుస్తూ ఉండడం పై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కాసుల కమిట్మెంట్ సింగనమల నియోజక వర్గం నార్పల మండల పరిధిలోని పలు ముఖ్య విద్యాసంస్థల సైతం ధనర్జనే ధ్యేయంగా నడుచుకుంటూ వారికి అడ్డు రాకుండా విద్యాశాఖ ఉన్నత అధికా రులను సైతం వారి వశం చేసుకున్నారని తెలిసింది. విద్యాశాఖ నిబంధనల మేరకు పాటించాల్సిన కనీసం నిబంధనలను సైతం తుంగలోకి తొక్కుతున్న ఏ ఒక్క విద్యాశాఖ అధికారి పరిశీలించకపోవడం పలు అనుమానాలకు తావిచ్చేలా ఉంది. అక్కడి ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యార్థులకు అర్హత కలిగిన ఉపాధ్యాయులచే విద్యను బోధించకుండా కకృతి పడుతూ పలుచోట్ల కనీస విద్యార్హత లేని వారిని కూడా ఉపాధ్యాయులుగా ఏర్పాటు చేసుకోవడమే కాకుండా, పుస్తకాలు, బ్యాగులు విద్యార్థుల విద్యకు కావాల్సిన అన్ని రకాల వస్తువులను పాఠశాల ప్రాంగణంలోనే విక్రయాలు జరుపు తున్నారు. ఇదే కాకుండా కొన్ని సీట్లను ప్రభుత్వ నిబంధన మేరకు పేద బడుగు బలహీన వర్గాలకు కేటాల్సి ఉండాలిగా వాటిని సతమ అమ్ముకోవడం విశేషం. ఇలా అన్ని విషయాలు విద్యాశాఖ అధికారులకు తెలిసిన ఏ ఒక్క విద్యా సంస్థపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా విద్యా వ్యవస్థలో కాసుల కమిట్మెంట్ పై జిల్లా ఉన్నత అధికారులు దృష్టి పెట్టి నిబంధనలు ఉల్లంఘించే పాఠశాలపై తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి నేతలు విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## మండల వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ నూతన కమిటీ



**బెలుగుప్ప న్యూస్:** మండల వైఎస్సార్సీపీ ఎస్టీ సెల్ నూతన కమిటీని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి మరియు ఉరవకొండ సమన్వయకర్త విశ్వేశ్వర రెడ్డి ప్రకటించారు. బెలుగుప్ప మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎన్.ఎస్ .శ్రీన నాయక్ (బెలుగుప్ప తాండ) ఉపాధ్యక్షులు రఘు నాయక్ (బ్రాహ్మణపల్లి తాండ) ఎం. లక్ష్మా నాయక్ ( బెలుగుప్ప తాండ) ప్రధాన్ కార్యదర్శులు శంకర్ నాయక్ (యలగల వంక తండా) ఎం. లక్ష్మ నాయక్ (కాలువపల్లి తండా) పార్వతీ బాయి (బెలుగుప్ప తాండ) కార్యదర్శులు రవి నాయక్ (కాలువపల్లి తాండ) ఎస్ .గోపాల్ నాయక్ (బ్రాహ్మణపల్లి తండా) శివ నాయక్ (బెలుగుప్ప తండా) బి.చరణ్ నాయక్ (యలగల వంక తండా) తిప్పేస్వామి నాయక్ (బెలుగుప్ప తాండ) కార్యవర్గ సభ్యులు ఆర్. సింహాద్రి నాయక్ (బ్రాహ్మణపల్లి తండా) ఎస్. శంకర్ నాయక్ (బెలుగుప్ప తాండ) సునీల్ నాయక్ (యలగల వంక తండా) మధు నాయక్ (కాలువపల్లి తాండ),ఆనంద్ నాయక్ (బెలుగుప్ప తాండ) హనుమంతు నాయక్ (కాలువపల్లి తాండ) రాజు నాయక్, ఎన్.ఎస్. జయమ్మ బాయి (బ్రాహ్మణపల్లి తండా) మొత్తం 19 మంది సభ్యులను ప్రకటించడం జరిగిందని, కొత్తగా నియమించిన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా మీద నమ్మకం ఉంచి మాకు ఈ పదవులు ఇచ్చిన వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఉరవకొండ నియోజకవర్గం సమన్వయకర్త విశ్వేశ్వర రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని, మండల వైఎస్ఆర్సిపి పార్టీనీ బలాపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.



# మస్తాన్ వలి స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** 390వ వరుస మహోత్సవం సందర్భంగా గుంతకల్లు సయ్యద్ మస్తాన్ వలి స్వామిని (పెద్ద దర్గా) ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుంతకల్లు మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు, ఎమ్మెల్యే తనయుడు గుత్తి, పామిడి మండల ఇంచార్జ్ యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ దర్శించుకున్నారు. గుంతకల్లు సయ్యద్ మస్తాన్ వలి స్వామి (పెద్ద దర్గా) ఆదాయాన్ని గత ఎన్నో సంవత్సరాల నుండి వక్ఫ్ బోర్డ్ వారు తీసుకుంటున్నారు. కానీ దర్గా అభివృద్ధికి ఎలాంటి పనులు చేయడం లేదు. వక్ఫ్ బోర్డు వారు సయ్యద్ మస్తాన్ వలి స్వామి దర్గా అభివృద్ధికి సహకారం చేయాలి. ఎన్నో రాష్ట్రాల నుండి ఎంత దూరం నుండి లక్షలలో భక్తాదులు వస్తూ ఉంటారు. వారు ఎండకు, వర్షాలకు నిద్ర చేయడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. దర్గా అంతర భాగం మొత్తం రేకుల వేయాలని కోరుతున్నారు. భక్తులకు కనీస సౌకర్యాలు అందించి ఖచ్చితంగా దర్గాను అభివృద్ధి చేస్తాం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారు అన్నారు. వక్ఫ్ బోర్డు వారు దర్గా అభివృద్ధికి సహకరించకపోతే దర్గా ఆదాయాన్ని ఒక్క రూపాయి ని కూడా ఇవ్వము. దర్గా అభివృద్ధి కోసం వినియోగిస్తామని అన్నారు.

## అబాకస్ అర్థమెటిక్ పోటీల్లో అనంతపురం ఎక్సెలెంట్ అబాకస్ విద్యార్థుల ప్రతిభ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** తాడిపత్రి లోని సత్య సాయి కళ్యాణమండపం లో ఆదివారం తాడిపత్రి ప్రణవ్ అబాకస్ సంస్థ వారిచే నిర్వహించబడిన అబాకస్, మెంటల్ అరిథమేటిక్ పోటీల్లో అనంతపురం ఎక్సలెంట్ అబాకస్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు రాణించినట్లు నిర్వాహకుడు ఎన్. రుకేష్ రెడ్డి తెలిపారు. ఈ పోటీల్లో 34 మంది విద్యార్థులు పాల్గొనగా నలుగురు చాంపియన్ ఆఫ్ చాంపియన్, ఏడుగురు చాంపియన్, పన్నెండు మంది టాపర్, పది మంది విన్నర్, ఒకరు రన్నర్ గా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు అబాకస్ వంటి మానసిక విజ్ఞానాన్ని పెంపొందించే వాటిపై కూడా సాధన చేయాలని విద్యార్థులకు తెలిపారు.

## ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలంలోని ఉంతకల్లు గ్రామంలో జనసేన పార్టీ మండల నాయకుడు ముల్లా సికిందర్ భాష ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో గుండె వ్యాధులకు సంబంధించిన ఈ.సి.జి, బి.పి, షుగర్, ఈసిజీ, కంటి వైద్య పరీక్షలు మరియు ఇతర పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య 150మంది కి వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాయదుర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మంజునాథ్ గౌడ్ హాజరై వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇంచార్జి మంజునాథ్ గౌడ్ మాట్లాడుతూ జనసేన నాయకుడు సికిందర్ భాష గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ముమ్మందు ప్రతి గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇలాంటి ఉచిత వైద్య సేవలు చేస్తామన్నారు. గ్రామీణ ప్రజలు ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సికిందర్ లాంటి జనసేన కార్యకర్త ప్రతి మండలంలోని ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ సవేరా ఆసుపత్రి వైద్య బృందం, టిడిపి యువ నాయకుడు మురళి, లేపాక్షి, ప్రేమ్, జనసేన నాయకులు శివరాజ్, శివరాం, ఖాదర్ బాషా, రాజేష్, సురేష్, నవీన్, సుపుత్ర , రామాంజనేయులు, రాజశేఖర, బిజెపి నాయకులు హీరోజీ రావు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల వేలం పాట

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** మద్యం కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలు స్థానిక ఎక్చేంజ్ పోలీస్ స్టేషన్ నందు మంగళవారం ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు సీఐ గడ్డం నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ జిరాక్స్ కాపీలు తీసుకొని రావాలని తెలిపారు.

## 11 సంవత్సరాల బిజెపి సుపరిపాలన సందర్భంగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ.. : బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్..



**కూడేరు మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో 11 సంవత్సరాల సుపురిపాలన పూర్తయిన సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలోనారాయణపురంలో ఇంటింటికి 11 సంవత్సరాల సుపరిపాలన కరపత్రాలు పంపిణీ చేస్తూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీనాయకత్వంలో ఈ దేశం 11 సంవత్సరాలు చెందిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నటువంటి విషయాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చిరంజీవి రెడ్డి, మండల అధ్యక్షుడు నాగరాజు, మహిళా మోర్చా నాయకురాలు అనసూయమ్మ, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ రెడ్డి. మండల ఉపాధ్యక్షులు రామాంజనేయులు, సీనియర్ నాయకులు నారాయణపురం రామాంజనేయులు,బి గోపాల్ మండల ఉపాధ్యక్షులు మల్లికార్జున,ఎస్సీ మోర్చా నాయకు లు. రాము. మండల కోశాధికారి ఎం శ్రీనివాసులు. నాయకులు యుగేందర్ రెడ్డి. లింగారెడ్డి పాల్గొన్నారు.

# జోరుగా మత్తు మందుల విక్రయం

జిల్లాలోని పలు మెడికల్ స్టోర్స్ లో మత్తు కలిగించే మందులు కాలం చెల్లిన మందులు విక్రయాలు యదేచ్ఛగా సాగిపోతున్నాయి. వాటిని నియంత్రించాల్సిన అవసర నియంత్రణ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం లేదని విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. దాడులకు సంబంధించి తమకు అనుకూలంగా ఏర్పాటు చేసుకున్న ఒక షాపు యజమాని ద్వారా ఇతర దుకాణాలకు ముందుగానే సమాచారం ఇస్తున్నారని మొత్తంగా మధ్యవర్తులే మిగిలిన షాపులను తమ గుప్పెట్లో పెట్టుకుని అజమయిషి చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ధర్మవరం మేజర్ న్యూస్

## భారీగా మత్తు మందుల విక్రయాలు..

కొద్ది నెలల కిందట ఈగల్ టీం విజిలెన్స్ పోలీసులు ఔషధ నియంత్రణ అధికారులు సంయుక్తంగా జిల్లాలోని అనేక ప్రాంతాల్లో మెడికల్ స్టోర్స్ తనిఖీ చేశారు. కాలం చెల్లిన మందులు విక్రయిస్తున్నట్లు కొన్ని స్టోర్స్ లో ఫార్మసిస్టులు లేకుండానే విక్రయాలు సాగిస్తున్నట్లు గుర్తించారు. ఆయా మెడికల్ స్టోర్స్ అనుమతులను తాత్కాలికంగా రద్దు చేసినట్లు తెలుస్తోంది. అయితే తనిఖీలకు సంబంధించి కొన్ని స్టోర్స్ నిర్వాహకులకు ఔషధ నియంత్రణ పరిపాలన విభాగం అధికారుల నుంచి ముందుగానే సమాచారం వెళ్ళినట్లు గుర్తించారు. దాంతో కొన్ని చోట్ల మత్తు కలిగించే మందులు ఇంజక్షన్లు లభించలేదని సమాచారం. తాజాగా సిటీ టాస్కోఫోర్స్ సిబ్బంది నుంచి వచ్చిన సమాచారం మేరకు డ్రగ్ ఇన్స్పెక్టర్లు నిర్వహించిన తనిఖీల్లో అనంతపురం, కదిరి ధర్మవరం తదితర ప్రాంతాల్లో మత్తు కలిగించే టాబ్లెట్లు విక్రయిస్తున్నట్లు సమాచారం. దీంతో ఇతర శాఖల అధికారులతో నిర్వహించిన తనిఖీల్లో మత్తుమందులు ఇంజక్షన్లు గడువు తీరిన మందులు విక్రయాలు భారీగా బయటపడుతున్నట్లు తెలుస్తోంది. కానీ ఔషధ నియంత్రణ అధికారులు దృష్టికి తరహా వ్యవహారం ఎందుకు రావడం లేదని ప్రశ్న ఉత్పనమవుతున్నాయి. తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించడం వెనుక మెడికల్ స్టోర్స్ నిర్వాహకులతో కుమ్మక్కు కావడమే దీనికి కారణంగా చెబుతున్నారు. అందుకే నగర పట్టణాల్లో యదేచ్ఛగా మత్తుమందులు ఇంజక్షన్లు విక్రయాలు సాగుతున్నాయని చెబుతున్నారు.

**తూతూ.. మంత్రంగా ఔషధ నియంత్రణ శాఖ తనిఖీలు**

- గడువు తీరిన మందులు కూడా చలామణిలోకి
- దాడులకు సంబంధించి ముందే సమాచారం
- మెడికల్ స్టోర్స్ ఏర్పాటుకు అనుమతులు రెన్యువల్సుకు భారీగా వసూళ్ల పర్వం

**అక్రమ వసూళ్లలో ప్రతి చోట ఓ యజమానే కీలకపాత్ర**

## ఒక్కో షాపు ద్వారా రూ. 5000 నుంచి రూ.10000 వరకు అక్రమ వసూళ్లు...

ఉమ్మడి జిల్లాలో డ్రగ్ ఇన్స్పెక్టర్ల అవినీతి అక్రమాలకు హద్దు అదుప లేకుండా పోతోంది. నూతన మెడికల్ స్టోర్ ఏర్పాటు చేయాలన్న, ఇప్పటికే ఉన్న మెడికల్ స్టోర్ కు రెన్యువల్ చేయాలన్న కప్పం కట్టాల్సిందే. కొత్త మెడికల్ స్టోర్స్ ఏర్పాటుకు , రూ 10,000 నుంచి రూ. 15000 దాకా దండుకుంటుండగా రెన్యువల్ కు రూ.5000 నుంచి రూ.7 వేల దాకా ముక్కు పిండి వసూలు వసూలు చేస్తున్నట్లు విశ్వసినీయ సమాచారం. అదేవిధంగా ప్రతి మెడికల్ స్టోర్ నుంచి ప్రతినెల వసూలు చేస్తుండగా ఈ పద్ధతికి స్వస్తి పలికి ఏడాదికి ఒకసారి ఒకే మొత్తాన్ని వసూలు చేసే సాంప్రదాయానికి తెరలేపారు. ఒక్కొక్క షాపు వాటి స్థాయిని బట్టి రూ.5000 వేల నుంచి 10000 రూపాయలు వరకు మెడికల్ స్టోర్ ద్వారా అవినీతి అక్రమ వసూళ్లకు ఒడిగడుతున్నారు. ఈ లెక్కన ప్రతి ఏడాది కోట్లాది రూపాయలు మందుల షాపుల ద్వారా అక్రమాలకు పాల్పడుతున్నారు. ప్రతి పట్టణం నగరం మండలం గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన మెడికల్ స్టోర్ ను సైతం వదలడం లేదు. ప్రతి ప్రాంతానికి మెడికల్ షాప్ యజమానే బ్రోకర్ (మధ్యవర్తి) గా ఏర్పాటు చేసుకుని వారి ద్వారా తమ చేతికి మట్టి అంటకుండా జేబులు నింపుకుంటున్నారని విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి.

## పర్యవేక్షణ లేకపోవడమేనా...

ఔషధ నియంత్రణ విభాగం అధికారులు నిరంతరం మెడికల్ స్టోర్స్ పర్యవేక్షించడంతోపాటు తనిఖీలు చేపట్టాలి. అవినీతి మత్తు లో తూలుతున్న డ్రగ్ ఇన్స్పెక్టర్లు చూసి చూడనట్లు వ్యవహరించడం కొన్నిచోట్ల తప్పుడు జరుగుతున్నట్లు తెలిసిన తెలియనట్లు ఉండడంతో మెడికల్ స్టోర్స్ నిరువాకులు ఇస్తా రాజ్యాంగ వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

గతంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి తనిఖీల్లో దాదాపు 20 పైగా దుకాణాల్లో గడువు తీరిన మందులు గుర్తించి నట్లు ఆ శాఖ వర్గీయులే పేర్కొన్నారు.

## అనుమతులకే పరిమితమా....

ఉమ్మడి అనంత జిల్లాలో దాదాపు 4565 పైగా మెడికల్ స్టోర్స్ ఉన్నట్లు తెలుస్తోంది. వాటిని పర్యవేక్షించేందుకు కేవలం ఇద్దరూ డ్రగ్ ఇన్స్పెక్టర్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ లెక్కన వారు నెలకు 100కు పైగా దుకాణాలు తనిఖీ చేయాల్సి ఉంటుంది. కానీ ఈ తనిఖీ ప్రక్రియ తూతూ మంత్రంగా మార్చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. తనిఖీలపై దుకాణదారులకు ముందుగానే సమాచారం ఇచ్చి మరి వెళ్లడం లెక్కలు చూసుకుని రావడం పరిపాటిగా మారింది అంటున్నారు. అంతేకాదు మెడికల్ స్టోర్ ఏర్పాటుకు అనుమతులు రెన్యువల్స్ తదితర అంశాలకు సంబంధించి వసూళ్లకు పాల్పడుతుండడంతో నూతన మెడికల్ స్టోర్స్ ఏర్పాటుకు వెనుకడుగు వేసే పరిస్థితి కూడా ఉమ్మడి జిల్లాలో లేకపోలేదు.

---

# మద్యం కుంభకోణంలో త్వరలో అతిపెద్ద తిమింగలం బయటకొస్తుంది

- దేశంలోనే ఇది అతి పెద్ద మద్యం కుంభకోణం.. ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- కనగానపల్లి మండల కేంద్రంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం
- ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, ఎంపీ పార్థసారథి





**రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధి పరిటాల కుటుంబంతోనే సాధ్యమన్న కొల్లు రవీంద్ర**

**వైసిపి హయాంలో జరిగిన ఇళ్ల నిర్మాణాల అవినీతి లెక్కలు తేల్చాలన్న పరిటాల సునీత**

**సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ కోసం భూములిచ్చిన రైతులకు పరిహారం చెల్లించాలని విజ్ఞప్తి**

**పిచ్చోడి చేతిలోకి రాష్ట్రాన్ని ఇచ్చి.. 20 ఏళ్లు వెనకబడేలా చేసాం.. ఎంపీ పార్థసారథి**

చెన్నేకొత్తపల్లి :(మేజర్ న్యూస్ ) మద్యం కుంభకోణంలో త్వరలో అతిపెద్ద తిమింగలం బయటకు రాబోతోందని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు. కనగానపల్లి మండల కేంద్రంలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ పార్థసారథి తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొన్నారు ముందుగా కనగానపల్లి మండల కేంద్రంలోని, బి.సి. కాలనీలో సుపరిపాలనలో – తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే పరిటాల సునీత ఎంపీ పార్థసారథి ఇంటింటికి వెళ్తూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించారు. పథకాలన్నీ అందుతున్నాయా లేదా అంటూ మంత్రి కొల్లు రవీంద్ర ఆరా తీశారు. ఆనంద్ అనే ఒక బొరుగుల వ్యాపారి తన ఇంట్లో నలుగురు పిల్లలు ఉండగా అందరికీ తల్లికి వందనం అందిందని సంతోషం వ్యక్తం చేశారు. పిల్లలతో కూడా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడారు. ఈ కార్యక్రమం అనంతరం బి.సి.కాలనీలో 1కోటి 30లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించడంతో పాటు, శివాలయం దగ్గర 15లక్షల ఎం.పి నిధులతో కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలోని బి.సి.కాలనీలో 60లక్షల ఎం.పి.నిధులతో నిర్మిస్తున్న కనకదాస కల్యాణ మండపం భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. రాప్తాడు నియోజక వర్గం గత ఐదేళ్లలో ఎలా ఉంది. ఇప్పుడు ఎలా ఉందన్నది ఒకసారి ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. ఈ నియోజకవర్గ అభివృద్ధి ఒక పరిటాల కుటుంబంతోనే సాధ్యమని ఆయన అన్నారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. కనగానపల్లి మండలంలో గతంలో ఎప్పుడు లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. సంక్షేమ కార్యక్రమాలు ఎంతవరకు అందించామన్నది ఆమె వివరాలు తెలియజేశారు. గత ప్రభుత్వంలో పేదలకు ఇళ్లు ఇస్తున్నట్టు చెప్పి ఎక్కడికక్కడ అక్రమాలు పాల్పడినట్లు విమర్శలు చేశారు. చంద్రబాబు నాయుడుని గతంలో అక్రమ అరెస్టు చేసినప్పుడు రాప్తాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారన్నారు. కానీ ఆరోజు మహిళలని కూడా చూడకుండా అక్రమ కేసులు పెట్టారన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చాక కొన్ని కేసులు కొట్టివేసారని అయితే ఇంకా చాలా కేసులు పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. ఆ కేసులను కూడా ఎత్తివేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఒక పిచ్చోడి చేతికి రాయి ఇచ్చి.. రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కు నెట్టేలా చేశామని ఎంపీ పార్థసారథి అన్నారు. గత ఐదేళ్లలో వారు చేసింది ఏంటో ధైర్యంగా ముందుకు వచ్చి చెప్పే పరిస్థితి లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో కష్టాలు ఎదుర్కొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. రాప్తాడు నియోజకవర్గం లో గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం అందరికీ తెలిసిందేనన్నారు. ఏదో చేస్తామని చెప్పి పేరూరు డ్యామ్ కు నీరు ఇవ్వకుండా పనులు ఎక్కడికక్కడ ఆపివేశారన్నారు. ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన రైతులకు కచ్చితంగా పరిహారం వచ్చేలా చూస్తామని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను గెలుచుకునే విధంగా పనిచేయాల్సిన బాధ్యత మీపై ఉందని.. గెలిపించే బాధ్యత ప్రజలదేనని ఎంపీ పార్థసారథి అన్నారు.

## రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రి సవితమ్మకు వినతి

### – సర్పంచుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి



నల్లమాడ మేజర్ న్యూస్ : నల్లమాడ మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంత్రి సవితమ్మ, పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు పర్యటించారు. మండలంలోని పలు పంచాయతీలలో సర్పంచులు సమస్యలను, నల్లమాడ పంచాయతీకి సంబంధించి సమస్యలను పరిష్కరించాలని, అదే విధంగా నిధులు మంజూరు చేయాలని మేజర్ పంచాయతీ సర్పంచ్ భారతి చాంప్లా నాయక్ మంత్రి సవితమ్మకు వినత పత్రం అందజేశారు. కుటాలపల్లి, పెమనకుంటపల్లి, చెరువు వాండ్లపల్లి, రాగానిపల్లి తదితర గ్రామాలకు తారు రోడ్లు, సిమెంట్ రోడ్లు, తాగునీటి పైప్లైన్లు ఏర్పాటు, బోరు బావులు ఏర్పాటు తదితర సమస్యలు పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చి వినతి పత్రం సమర్పించారు. త్వరలోనే మీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## వేదమాత గాయత్రి దేవి వార్షికోత్సవం



అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపు రం పట్టణం హౌసిం గ్ బోర్డ్ కాలనీ యం దు వెలసిన వేదమాత గాయత్రి అమ్మవా రికి 20 సంవత్సరాల పురస్కరించుకొని 21వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి రాయల సీమ బ్రాహ్మణ ఐక్య వేదిక నగరంలోని నలుమూలల నుంచి వచ్చినటువంటి బ్రాహ్మణ మహిళా మూర్తులు బ్రాహ్మణ బంధువులందరూ చేరి వేదమాత గాయత్రి దేవికి ఆషాడం సారే ఒడిబియ్యం సమర్పించడం అయినది ఈ విధంగానే ప్రతి సంవత్సరము అమ్మవారికి సారే సమర్పణ జరుగుతుందని త్వరలో దాతల యొక్క సహాయ సహకారాలతో గాయత్రి దేవి యొక్క నూతన ఆలయ నిర్మాణం ప్రాకారము అన్ని కూడా నిర్మించదలిచినారు దాతలు ముందుకు వచ్చి విరివిగా దాతృత్వంతో సహాయ సహకారాలు అందించగలరని గౌరవాధ్య క్షులు ఆలూరు లక్ష్మీ నరసింహ శాస్త్రి , తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆలూరు లక్ష్మీ నరసింహ శాస్త్రి గారు హెూసూరు రామసుబ్రమణ్యం లాయర్ , రిటైర్డ్ డిప్యూటీ తహసీల్దార్ సి వి మురళీధర్ గారు కరణం రామ సుబ్బారావు , గజపతి నార్పల మారుతీ నరసింహంగారు కొనకంచి మురళి, కరణం కరణం చంద్రకాంత్ రావు ,బాలసుబ్రమణ్యం , మహిళా మాతృమూర్తులు ఆరు దాక్షాయణి , మహిళా విభాగం లక్ష్మీనరసమ్మ గారు దుర్గా జ్యోతి అందరూ సంతోషంగా వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు తో అమ్మవారికి వడిబియ్యం సమర్పణం జరిగిందని ప్రచార కార్యదర్శి సంకేపల్లి సత్యనారాయణ శర్మ తెలియజేశారు

## రాజకీయ కక్షతోనే ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు



హిందూపురం మేజర్ న్యూస్: ఏ పీ లిక్కర్ స్కాం లో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని రాజకీయ కక్షతో అక్రమంగా అరెస్టు చేశారని వైసిపి సీనియర్ నాయకుడు కట్ల భాష తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చినప్పటినుండి ఇచ్చిన హామీలు మరిసి వై సిపి నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. సీఎం నారా చంద్రబాబునాయుడు పాలన అంతా రెడ్ బుక్కు రాజ్యాంగంగా మారిందన్నారు. లిక్కర్ స్కాం కేసులోసిట్కు అన్ని రకాలుగా విచారణకు సహకరిస్తున్నప్పటికీ ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. రాజకీయ కక్షతో అరెస్టు చేయడం శోచనీయమన్నారు. నేతల అందరిని అక్రమ అరెస్టులతో అణచివేయాలని చూస్తున్నారని ఇది యల్లకాలం ఉండదని రాబోవు కాలంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అధికారం లోకి రావడం తత్యమన్నారు. అక్రమ అరెస్టుకు గురైన ఎంపీ మిథన్ రెడ్డి లిక్కర్ స్కాం లో కడిగిన ముత్యంలా బయటకు వస్తాడని వైసిపి నాయకుడు కట్ల భాష జోస్యం చెప్పారు.

## ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టును ఖండించిన వైసీపీ నాయకులు

నల్లమాడ, మేజర్ న్యూస్ :వైసిపి ఎంపీ మిథున్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితం గానే లిక్కర్ స్కామ్ అంటూ అరెస్టు చేయడం జరిగిందని, ఎంపీ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు మండల కన్వీనర్ చిట్టి బాల ఆదినారాయణ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి పొరకల రమణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టి డి కేశవరెడ్డి , మండల ఉపాధ్యక్షులు సూర్యనారాయణ, రాష్ట్ర ఎస్టి సెల్ జనరల్ సెక్రటరీ కుల్లాయి నాయక్, సీనియర్ నాయకులు దుద్దుకుంట వెంకట రెడ్డి ఐటి విభాగం గంగిరెడ్డి లు పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైసీపీ నాయకుల పట్ల అక్రమ కేసులు బనాయించి కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. మద్యం స్కామ్ అంటూ మిథున్ రెడ్డి పేరును చేర్చి అరెస్టు చేయడం జరిగిందని, ఎంపీ అరెస్టు టిడిపి నాయకులు సంతోషం ఉంటారేమో కానీ, ఎల్లకాలం ఇలాగే ఉండదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అక్రమ అరెస్టులు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని నాయకులు పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల దృష్టిని మరల్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టులకు తెరలేపారని విమర్శించారు.

# కోడికొండ చెక్‌పోస్ట్ ఆకస్మిక తనిఖీ..

### – ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా సరిహద్దు చిలమత్తూరు మండల పరిధిలోని కోడికొండ చెక్పోస్ట్ ను ఆదివారం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆకస్మిక తనిఖీ చేపట్టారు. కోడి కొండ చెక్ పోస్ట్ వైపు నుంచి అనంతపురం వెళ్తుండగా.. చెక్ పోస్ట్ నందు వాహనాన్ని ఆపి అక్కడ విధి నిర్వహణలో ఉన్న ఎక్సైజ్ ఎస్ఐ కే. విజయ్ కుమార్, ని వారి సిబ్బంది తో మంత్రి మాట్లాడారు. సీసీ కెమెరాల పనితీరు, మద్యం అక్రమ రవాణా, గంజాయి, డ్రగ్స్, నాటు సారా అక్రమాలు జరగకుండా కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రతిరోజు వాహనాలు తనిఖీ చేసి అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపాలని ఎక్సైజ్ సిబ్బందికి సూచించారు. గత నాలుగు రోజుల క్రితం ఎస్సై విజయ్ కుమార్ కర్ణాటక నుంచి అక్రమ మద్యం తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసి ఆపై హిందూపూర్ స్టేషన్ కి తరలించడం జరిగింది. ఈ విషయం పై ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఎక్సైజ్ ఎస్ఐ విజయకుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య, పుట్టపర్తి ఎక్సైజ్ సూపర్డెంట్ నరసింహులు, కొడికొండ ఎక్సైజ్ సీఐ శ్రీధర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నషాముక్తుభారత్ కార్యక్రమంలో అనంత ఎన్జీవోలు




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : భారత దేశ కేంద్ర యువజన, క్రీడా శాఖ మంత్రి శాఖ ఆధ్వర్యంలో ఆ శాఖ మంత్రి మాన్సిక్ మాండవియా ,సహాయ శాఖ మంత్రి రక్షా నిఖిల్ అధ్యక్షతన దేశ ఆధ్యాత్మిక రాజధాని అయిన వారణాసి రుద్రాక్ష మండపం లో ఈనెల 18వ తేదీ నుండి 20 తారీకు వరకు నషా ముక్తి భారత్ అనే కార్యక్రమం ద్వారా మూడో రోజులపాటు ఒక శిక్షణా శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ మూడు రోజులపాటు నిర్వహించిన ఈ సదస్సును పాల్గొనే అవకాశాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి అనంతపురం జిల్లాకు సంబంధించిన మై భారత్ అనుబంధ సంస్థలైన ప్రగతి పదం, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ , ఆ నలుగురు సేవా సమితి బృందం వారిని ఎంపిక చేయడం జరిగింది. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు కేంద్ర క్రీడా, యువజన శాఖ మంత్రి ఆధ్వర్యంలో నశాముక్త భారత్ అనే కార్యక్రమం ద్వారా దేశం లో దాదాపు 113 స్వచ్ఛంద సంస్థల సభ్యులను ఆహ్వానించడం జరిగింది. మూడు రోజులపాటు నిర్వహించిన ఈ శిక్షణ శిబిరం లో కేంద్ర మంత్రులు, ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర మంత్రులు వారితోపాటు డ్రగ్స్ కంట్రోల్ కమిటీ వారు పాల్గొని ఈ మూడు రోజులు డ్రగ్స్, గాంజా మత్తు పదార్థాలు భారత దేశంలో ఏ విధంగా వాడబడుతున్నాయి డ్రగ్స్ వాడడం వల్ల జరిగే నష్టాల గురించి, మాదక దవ్యాలను నివారించడానికి ఏమి చేయాలని భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం జరిగింది. పెద్ద ఎత్తున ఈ సదస్సు లో యువత పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో మై భారత్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కోఆర్డినేటర్ బిసాటి భరత్, ప్రగతి పదం యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జయ మారుతి , ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు సుంకర రమేష్, కార్యదర్శి రఘు , రాయల్ రంగ , ఆ నలుగురు సేవా సమితి అధ్యక్షుడు మంజుల వెంకటేష్ రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నామకరణోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల



అమరాపురం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక మాజీ జెడ్పిటిసి కె నరసింహమూర్తి కుమారుడు తెదేపా పార్లమెంట్ యువత ఉపాధ్యక్షుడు కేఎన్ఎమ్ శివకుమార్ యాదవ్ సతీమణి కావ్య ల ముద్దుల కుమార్తె నామకరణ మహెూత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి, కన్వీనర్ కృష్ణమూర్తి మరియు సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ హాజరై బేబీ నిశ్విక ను ఆశీర్వదించారు. అలానే మాజీ ఎమ్మెల్సీకి పూలమాలలు వేసి శాలవా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ శివరుద్రప్ప, మాజీ ఎంపీపీ రామిరెడ్డి, ఎంపిటిసి చంద్రప్ప, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, మాజీ సర్పంచ్ నిద్ర గట్ట హనుమంతరాయ, కో కన్వీనర్ చెన్నప్ప, మంజన్న, డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పే స్వామి, డీలర్ సంఘము ఉపాధ్యక్షుడు హనుమంతరాయ, కేశివరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షం కోసం ప్రత్యేక పూజలు

### – బొడ్రాయికి 101 కొబ్బరికాయలు



పామిడి, మేజర్ న్యూస్: మండలంలోని నీలూరు గ్రావంలో ఆదివారం వర్షం కురవాలని ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని దేవాలయాలలో గ్రామస్తులు విశేష పూజలు చేపట్టారు. అనంతరం బొడ్రాయికి 101 కొబ్బరి కాయలు కొట్టి 101 బిందెలతో నీళ్లు పోశారు. వర్షాలు కురవాలని వేడు కున్నారు.

## సదాశివన్ కాలనీలో ఘనంగా చిన్న పీర్ల పండుగ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీ సదాశివన్ కాలనీలో చిన్న పీర్ల పండుగను ఆదివారం ఘనంగా ముగిసింది. శనివారం పెద్ద సరిగెత్తు సందర్భంగా కాలనీ ప్రజలు పీర్ల స్వాములకు చక్కెర చదివింపులు చేయించారు. ఆదివారం ఉదయం కాలనీలో పీర్లస్వామిల ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు పీర్ల స్వాములకు మొక్కుబడును తీర్చుకున్నారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి పీర్లను జల్దికి తరలించారు. ఈ సందర్భంగా యువకులు తప్పెట్ల మోతకు అనుకూలంగా అలావ్ తొక్కుతూ... సంతోషంగా పీర్ల పండుగను జరుపుకున్నారు. కాలనీ పెద్దలు వెంకటనారాయణ, రఘురామయ్య ఆధ్వర్యంలో ప్రజలు సంతోషంగా ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా పీర్ల పండుగ జరుపుకున్నారు. పోలీసులు ఎలాంటి ఘర్షణలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

## సింగల్ విండో అధ్యక్షునికి ఘన సన్మానం

అమరాపురం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రొల్ల మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ జీకే ఈరన్న, దాసిరెడ్డి, సురేష్ వారి సన్నిహితులతో కలిసి నూతన సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత

## - మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం పట్టణము యొక్క పరిశుభ్రత అందరి బాధ్యత అని, పట్టణంలోని అన్ని వార్డులలో గల కుటుంబ సభ్యులు పరిశుభ్రత పట్ల బాధ్యతగా వ్యవహరించినప్పుడే పట్టణ పరిశుభ్రత ఏర్పడుతుందని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలో ఉన్నందున, పట్టణ పరిశుభ్రత కొన్ని ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తోందని తెలిపారు. కావున ప్రతి వార్డులోనూ, షాపులు, తోపుడు బండ్లు, తదితరుముల వారందరూ కూడా తాము వేసే చెత్తను ఒక ప్లాస్టిక్ డ్రమ్ములో వేసుకొని సిద్ధంగా ఉండవలెనని, తదుపరి ట్రాక్టర్ల ద్వారా ఆ చెత్తను సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడపడితే అక్కడ చెత్తని వేయడం వల్ల అపరిశుభ్రత ఏర్పడుతుందని తెలిపారు. ట్రాక్టర్లు ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్ని వార్డులలో చెత్త సేకరణ కోసం వస్తుంది అని తెలిపారు. సమ్మెను నియంత్రించడానికి పారిశుద్ధ్య కార్మికుల నాయకులతో చర్చలు జరుపుతున్నామని, త్వరలో పరిష్కారం అవుతుందని వారు తెలిపారు. కావున పట్టణ ప్రజలతో పాటు వివిధ వ్యాపారస్తులు, తోపుడు బండ్లు, తదితరముల వారు పట్టణ పరిశుభ్రత పట్ల సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఎక్సైజ్ శాఖ మంత్రిని కలిసిన బెస్త సేవ సంఘం అధ్యక్షుడు



రామగిరి మేజర్ న్యూస్: రాప్తాడు నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు కనగానపల్లికి విచ్చేసినటువంటి ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను, ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, హిందూపురం పార్లమెంట్ సభ్యుడు పార్థసారథిని ఆదివారం రామగిరి కి చెందిన బెస్త సేవా సంఘం అధ్యక్షుడు తెలుగుదేశం పార్టీ నాయకులు పేపర్ శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలసి మంత్రికి పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి శాలువాతో సత్కరించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



శింగనమల మేజర్ న్యూస్ : మండలం కేంద్రంలోనీ జెడ్ పిహెచ్ ఎస్ స్కూల్ లో 1994 - 1999 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మ్యాథ్స్ టీచర్ నామదేవ్, లక్ష్మి రెడ్డి , తెలుగు పండిట్ పెదయ్య , చంద్రశేఖర శర్మ సైన్స్ టీచర్ శేషాశర్మ , డ్రాయింగ్ టీచర్ బంగారప్ప , పి ఈ టి మేడం ఆదినారాయణమ్మ , సింగనమల జడ్పీహెచ్ఎస్ స్కూల్ స్థలదాత ఉస్తిపల్లి సుబ్రహ్మణ్యం కొడుకు నాగ రాజు , అదేవిధంగా అటెండర్ వెంకటలక్ష్మి , 1994 నుండి 1999 వరకు చదివిన విద్యార్థులు అందరూ హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమం కార్యనిర్వాహకులు బిసి నాగేంద్ర. భయపరెడ్డి, కే బాబా, రఘునాథ్ రెడ్డి, ఎమ్ రాము, విశ్వనాథ్ రెడ్డి, సునీల్ కుమార్, నాగ ప్రదీప్ స్వామి, చంద్రమోహన్, భాస్కర్, నరేంద్రనాథ్ రెడ్డి, కృష్ణమూర్తి, సుబ్బరాయుడు, తిరుపతయ్య, ఈశ్వరయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ తోటి విద్యార్థులకు ఇద్దరు అనారోగ్య కారణాలతో ఇబ్బంది పడుతున్న శింగనమల ఎర్రిస్వామి కి మరియు రాఘవాచారి కి రొటరిపురం రఘునాథ్ రెడ్డి 30 వేలు లోకనాథ్ రెడ్డి 20 వేలు సునీల్ కుమార్ 10 వేలు ఆర్థిక సహాయం చేసి వారికి ఉపాధి కల్పన కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తమ తోటి మిత్రులకు ఎటువంటి సహాయ సహకా రాలు ఎల్లప్పుడూ అందిస్తామని ఈ ఆత్మీయ సమ్మేళనం ద్వారా వక్తలు తెలియజేశారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా వెంకటకృష్ణ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : జాతీయ బీసీ సంక్షేమ సంఘం శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా మండల పరిధిలోని పెద్దన్నవారిపల్లి కి చెందిన సత్యం వెంకటకృష్ణను నియమించారు. 17వ తేదీన విజయవాడలో నిర్వహించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో ఎంపీ బీదా మస్తాన్ రావు చేతుల మీదుగా నియామక పత్రాలు స్వీకరించినట్లు వెంకటకృష్ణ తెలిపారు. తనపై నమ్మకంతో బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఉంచిన నమ్మకం వమ్ము కాకుం డా కృషి చేస్తానని, బీసీల సంక్షేమానికి అభివృద్ధికి పాటుప డతాననివెంకటకృష్ణ తెలిపారు. సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు వెంగళ రావు, రాష్ట్ర వైద్యా విద్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, మంత్రి కొల్లు రవీంద్ర, కృష్ణమూర్తి, ఆదోని శాసనసభ్యులు పార్థసారథి, జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ గంగారాం, ఎంపీ పాక సత్యనా రాయణ, ఎమ్మెల్సీ రామారావు, తదితరుల కి కృతజ్ఞ తలు తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి కృషిచేసి, ప్రోత్సహించిన ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పార్టీలో కష్టపడ్డ ఏ ఒక్క కార్యకర్తకి అన్యాయం జరగనివ్వము...

## - ఎమ్మెల్యే పరిటాల సునీత ఉండగా మీకు ఏ నష్టం జరగదు...
## - ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కార్యకర్తలకు హామీ..
## - రాప్తాడు టిడిపి కార్యాలయంలో పార్టీ నాయకులతో కీలక సమావేశం...
## హాజరైన ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, ఎంపీ పార్థసారథి..



రామగిరి మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ ఏ ఒక్క కార్యకర్తకు అన్యాయం జరగనివ్వమని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు. రాప్తాడు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎంపీ పార్థసారథి, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, రాప్తాడు నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సంబంధించిన కీలక నాయకులు, కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జులు పాల్గొన్నారు. గత వైసీపీ హయాంలో టీడీపీ కార్యకర్తలు నాయకులపై నమోదు చేసిన అక్రమ కేసులు మాఫీ చేయడం గురించి, 2014-19 మధ్య టిడిపి హయాంలో చేసిన పెండింగ్ పనుల బిల్స్ మంజూరు గురించి, నియోజకవర్గంలో అర్హులకు ఇంటిపట్టాలు, ఇండ్లు మంజూరు గురించి ఇందిరమ్మ, జగనన్న కాలనీల ఇళ్ల నిర్మాణంలో జరిగిన అవినీతి అవకతవకల గురించి చర్చించారు. రేషన్ కార్డుల విషయంలో తలెత్తుతున్న ఇబ్బందులు, భూముల రీ సర్వే వలన వస్తున్న సమస్యలు, నడిమి వంక రక్షణ గోడ నిర్మాణం, హంద్రీ నీవా ప్రాజెక్ట్ పనులు ప్రారంభం, భూములిచ్చిన రైతులకు పరిహారం, నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ భూములలో సోలార్, ఇతర పరిశ్రమలు ఏర్పాటు గురించి, చెన్నేకొత్తపల్లి, పులేటిపల్లి, నాగసముద్రం గ్రామాల మధ్యలో 4 వేల ఎకరాల బీడు భూములలో హార్టికల్చర్ హబ్ లేక సోలార్ హబ్ ఏర్పాటు గురించి నాయకులు మాట్లాడారు. వీటితోపాటు నియోజకవర్గంలో ఉన్న సమస్యల గురించి అలాగే కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ సుపరిపాలన కార్యక్రమానికి సంబంధించి ప్రతి ఒక్క నాయకుడు ప్రత్యేక చొరవ తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో బలమైన తెలుగుదేశం పార్టీ క్యాడర్ ఉందని... పార్టీ అధిష్టానం సూచనల మేరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి పథకాలు రానివ్వకుండా వైసిపి నాయకులు కుట్రలు చేశారన్నారు. రేషన్ కార్డులు, పింఛన్లు తొలగించారన్నారు. వీటన్నింటిపై ఇప్పటికే సంబంధిత శాఖ మంత్రులు దృష్టికి తీసుకెళ్లామన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర కూడా దీనిపై పరిశీలించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పార్టీకి సానుభూతిపరులుగా ఉన్నవారికి లేదా కార్యకర్తలకు ఎక్కడ ఇబ్బంది రానివ్వమని ఆమె స్పష్టం చేశారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలు నాయకులే ప్రధాన బలమని.. వారి ఇబ్బందులను రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తించారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో కార్యకర్తలు నాయకులు చెప్పిన అంశాల గురించి కచ్చితంగా అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని.. ఎవరికి ఏ అన్యాయం జరగదని ఆయన భరోసా ఇచ్చారు. పార్టీలో ఉన్న ప్రతి నాయకుడు సుపరిపాలన కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకొని 100% పూర్తి చేయాలని ఆయన సూచించారు.

# సూపర్ సిక్స్ హామీల పేరుతో నయవంచన

## - హిందూపురం వైసీపీ ఇన్చార్జ్ దీపికా వేణు రెడ్డి విమర్శ - లేపాక్షిలో విస్తృతస్థాయి సమావేశం



లేపాక్షి మేజర్ న్యూస్ : గత ఎన్నికల సమయంలో టిడిపి అధ్యక్షుడు చంద్ర బాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చి ఏడాదైన హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను నయవంచనకు గురి వైఎస్సార్సీపీ హిందూపురం నియోజకవర్గ ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డి విమర్శించారు. ఆదివారం లేపాక్షి మండల కేంద్రంలో చేతన్ ఫంక్షన్ హాల్లో వైసిపి నాయకుల విస్తృస్థాయి సమావేశం నిర్వహించారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ.. మోసం గ్యారెంటీ..మండల కన్వీనర్ నిస ర్ అహ్మద్ అధ్యక్షతన లేపాక్షి మండల వైసీపీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయగా ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డి హాజరయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న కక్ష సాధింపు చర్యలకు నిరసనగా ప్రభుత్వ పని తీరును ప్రజల్లోకి తీసుకు వెళ్దామని హిందూపురం నియోజకవర్గ వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ఇవ్వడం లేదని, 50 ఏళ్లకే పింఛన్ ఇవ్వడం లేదని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా, ఉద్యోగాలు కల్పించకుండా, నిరుద్యోగ భృతి చెల్లించకుండా యువతను దగా చేశారన్నారు. చంద్రబాబు మొదటి సంతకం మెగా డీఎస్సీ లో16 వేల టీచర్ పోస్టుల కోసం పెట్టారని, అదే జగన్ అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే 1.40 లక్షల శాశ్వత ఉద్యోగాలు కల్పించారన్నారు. 18 ఏళ్లు నిండి 59 ఏళ్ల వయసు వరకు మహిళ లకు నెలకు రూ.1500 ఇస్తామని ఏడాది దాటిన ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పేదల కోసం పని చేసి ప్రజల హృదయాలలో శాస్వితంగా నిలిచారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి "రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పేరిట ఒక వినూత్న ప్రచార కార్యక్రమాన్ని ప్రకటించారన్నారు. టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు, సూపర్ సిక్స్ పథకాల అమలు విఫలమైందని ప్రజలకు తెలియజేయడం ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం రెడ్డి, నాగమణి బాలాజీ మనోహర్, మధుపతి, మండల కన్వీనర్ సయ్యద్ నిసార్,వైస్ ఎంపీపీ అంజన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మానంపల్లి రామాంజ నేయులు, నియో జకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు శ్యాంప్ర సాద్ రెడ్డి, నియోజ కవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు హనుక్, బోర్ అంజినారెడ్డి, ఎంపీటీసీ జైకిషన్ చలపతి, యువజన విభాగం అధ్యక్షుడు శరణరెడ్డి, మైనారిటీ సెల్ ఆన్సర్ ఎస్సీ సెల్ మండల్ తిప్పన, తన్సీర్ చందు, మండల ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, రామాంజనప్ప,ప్రధాన కార్యదర్శిలు ఎన్ శ్రీనివాసులు,చంద్రశేఖర్ రెడ్డి, నరసప్ప, కార్యదర్శులు సమీజుల, నరసిం హప్ప, మంజునాథ్, మద్దిలేటి, మంజు నాథ్,అశ్వర్థప్ప,కోశాధికారి మాధవ రెడ్డి స్పోక్స్ పర్సన్స్ మల్లన్న, బషీర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మదన్మోహన్, నరసింహమూర్తి,నరేష్ అరవింద్, వి మంజు, రవికుమార్,బి నరేష్, వెంకటేష్,బోయ బాలు, నాయనపల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, లక్ష్మీ నారాయణ, నాగరాజు,భాస్కర్ రెడ్డి, సి నంజి రెడ్డి ఎం శివప్ప అన్సార్ వెంకట్ రెడ్డి, కాంచీ సంద్రం ఉప సర్పంచ్ వెంకటేష్, నాగరాజు లేపాక్షి పవన్,జానా సురేష్ రెడ్డి,నరేష్ వెంకట రెడ్డి, కే నాగ రాజు రెడ్డి, రహమ తుల్లా, త్రివేణి, అంజనప్ప, లోక్నాథ్ రెడ్డి, మూర్తి, గోపాల్, అనిల్, కుమార్ సౌమ్య శివారెడ్డి రుద్రప్ప నరసింహులు, నాగిరెడ్డి, రామాంజి, విజయ్ కుమార్, రామకృ ష్ణారెడ్డి, అపర్ణ,ఈడిగ శ్రీనివాసులు కుమార్, ముత్తూజా, చాంద్ బాషా, ముజాహిద్ షాహిబ్,సోమశేఖర్, శేఖర్ రెడ్డి, సుబ్బారెడ్డి, ఆనందరెడ్డి, ఇతర వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఎంలో పని చేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి




పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : నేషనల్ హెల్త్ మిషన్ క్రింద పనిచేసే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ఎన్హెచ్ఎం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు దయామని పేర్కొన్నారు. ఆదివారం ప్రశాంతి గ్రామంలోని సిపిఎం కార్యాలయం లో ఏపీ ఎన్జీవో అధ్యక్షులు రామ్మోహన్ ఆధ్వర్యంలో జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు దయామని తోపాటు సిఐటియు జిల్లా కార్యదర్శి ఈఎస్ వెంకటేష్, ఏపీ ఎన్ హెచ్ ఎం జనరల్ సెక్రెటరీ ప్రభాకర్ రెడ్డి, స్టాఫ్ నర్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష , జిల్లా అధ్యక్షులు తులసి , అబిద్ భాష,పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు దయామని మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న ఉద్యోగస్తులందరికీ ఎం టి ఎస్ అమలు చేయాలని ఒకే క్యాడ రుకు ఒకే వేతనం చెల్లించాలని, అర్హులైన వారిని రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ,హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని గతంలో జేఏసీ రాష్ట్ర కమిటీ చర్చించిన అంశాల ప్రకారం ప్రారంభ తేదీ నుండి అరియర్స్, ఇంక్రిమెంట్లు, తక్షణమ అమలు చేయాలన్నారు. అనంతరం నేషనల్ హెల్త్ మిషన్ నూతన కార్యవర్గ కమిటీని ఎన్నుకొన్నారు. ఈ కమిటీలు జిల్లా అధ్యక్షుడిగా ఆబిద్ భాషా, జిల్లా జనరల్ సెక్రెటరీగా పీ తులసి, వైస్ చైర్మన్గా రహమత్ భాష, సభ్యులుగా ఆంజనేయులు లోకేష్ ,మురళి ని ఎన్నుకున్నట్లు తెలిపారు.

## కొండూరు పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి మండలంలోని కొండూరు పంచాయతీ లో ఆదివారం మండల కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో సూప రిపాలన లో తొలి అడుగు కార్యక్రమం నిర్వ హించారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ గత ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీ ఇవ్వడం జరిగింది. అధికారం చేపట్టిన సంవత్సరం కాలంలో తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ 13,000 చొప్పున తల్లుల ఖాతాలో జమ చేయడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిద్దు, మాజీ సర్పంచ్ శ్రీ రామప్ప, శివప్ప, మాజీ ఎంపీటీసీ సభ్యులు అశ్వర్థ, నాగరాజు, సిద్దలింగప్ప, ప్రసాద్, ఈశ్వర్, గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటేష్, నరసప్ప బూత్ ఇంచార్జ్ లు తిరుమలేష్, కార్తీక్,మల్లికార్జున, జయరామ్, మూర్తి శివప్రసాద్, అనిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కండక్టర్ నిజాయితీ..

### బస్సులో పోగొట్టుకున్న పర్సు బాధితుడికి అందజేత



కదిరి, మేజర్ న్యూస్ : ఆర్టీసీ బస్సు (3339) లో ఓ ప్రయాణికుడు కదిరి నుంచి మదనపల్లి కి వెళ్ళాడు. బస్సులో వెళ్తున్న సమయంలో ఆ ప్రయాణికుడు తన పర్సున్ల్ బస్సులో పోగొట్టుకున్నాడు. ఈ విషయాన్ని గమనించిన బస్సు కండక్టర్ టీజే ప్రసాద్, డ్రైవర్ రుద్ర నాయుడు తీసుకొని, పర్సులోని ఆధార్ కార్డులో ఉన్న ఫోన్ నెంబర్ ఆధారంగా బాధితుడికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఆ ప్రయాణికుడు పులివెందులకు ఆర్ అండ్ బి లో డ్రైవర్ గా పనిచేస్తున్న మహబూబ్ బాషా గుర్తించారు. దీనితో మహబూబ్ బాషాకు పర్సు తో పాటు అందులో నగదును సైతం అందజేశారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ రుద్ర నాయుడు, కండక్టర్ టీజే ప్రసాద్ తో పాటు బలిజపల్లి సర్వీస్ కండక్టర్ హరికుమార్ డ్రైవర్ యం వి రమణ పాల్గొన్నారు. కండక్టర్ డ్రైవర్ల నిజాయితీని బాధిత వ్యక్తి కొనియాడుతూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## కక్ష సాధింపుతోనే ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్

### - అరెస్టు ను తీవ్రంగా ఖండించిన వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మద్దె రాజు నాయుడు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి లపై రాష్ట్రంలోని కూటమి సర్కార్ రాజకీయంగా ఎదుర్కోలేక కక్ష సాధింపు పాల్పడుతోందని అందులో భాగంగానే ఎంపీ మిథున్ రెడ్డిని మద్యం స్కామ్ అంటూ అరెస్టు చేయడం జరిగిందని.. అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్న ట్లు వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మద్దె రాజు నాయుడు పేర్కొ న్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వైసీపీ నాయకులను లక్ష్యంగా చేసుకొని వేధింపులకు పాల్పడుతోందని, నాయకులను కేసుల్లో ఇరికించి, జైల్లకు పంపుతోందని, రాష్ట్ర ప్రజలు దీనిని గమనిస్తున్నట్లు ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం అక్రమ అరెస్టులను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతామని ఆయన హెచ్చరించారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణాలకు మేము వ్యతిరేకం కాదు

### - బ్లాస్టింగ్లతో బెంబేలెత్తున్న ప్రజలు



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలో జాతీయ గ్రామీణ రహదారుల నిర్మాణం, అభివృద్ధి లో భాగంగా గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అందులో భాగంగానే రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. రోడ్డు నిర్మాణానికి అణువుగా ఉండడా నికి రోడ్డు నిర్మాణం చేపట్టే ప్రాంతంలో బండలు, కొండలు, గుట్టలను తొలగించేందుకు కాంట్రాక్టర్లు పెద్దపెద్ద యంత్రాలు బ్లాస్టింగ్ నిర్వహించి తొలగించడం జరుగుతుంది. చెరువువాండ్లపల్లి కొత్తపల్లి సమీపంలో గ్రామాలు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతు న్నాయి. రాళ్లను తొలగించడానికి డ్రిల్లింగ్ యంత్రాల ద్వారా పెద్ద పెద్ద రంధ్రాలు వేసి వాటి ద్వారా నల్లమందును పేర్చి తూటాల అమర్చి పేల్చడం తో ఆకస్మికంతో ఒక్కసారిగా గ్రామంలోకి విరిగి పడిన రాళ్ళ ముక్కలు వచ్చిపడి ఇళ్లలోనే వస్తు సామాగ్రి కింద పడి భయభ్రాంతులకు గురయ్యే విధంగా బ్లాస్టింగ్లు నిర్వహిస్తు న్నారని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. బ్లాస్టింగ్లతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సమస్య పరిష్కరించాలని యువకులు రమేష్ రెడ్డి, జెసిబి వేణుగోపాల్ రెడ్డి, రామచంద్ర, వనజ దొడ్డప్ప పలువురు గ్రామస్తులు వాపోయారు. తాము గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్ నిర్మాణానికి వ్యతిరేకం కాదని, మోతాదులకు మించి కాంట్రాక్టర్లు బ్లాస్టింగ్ లో నిర్వహిస్తున్నడముతో వ్యవ సాయ పనులకు పోవడానికి కూడా భయభ్రాంతులకు లోనవుతున్నామన్నారు. తాము పోలీసు లకు కూడా ఫిర్యాదు చేసినట్లు వారి వివరించారు. దీని పైన విచారణ నిర్వహించి అధిక మోతాదులో బ్లాస్టింగ్ నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణం జరుగుతున్న ప్రదేశం లోకి వెళ్లి బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని వారు తెలిపారు. అంతే కాకుండా అటవీ ప్రాంతం కావడంతో వన్యప్రాణులు సైతం భయాందోళన గురై జింకలు, దుప్పులు, ఎలుగు బంట్లు మృతి చెందుతున్నట్లు సమీప గ్రామస్తులు పేర్కొంటున్నారు.వీటిని ఉన్నతాధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# దళిత విద్యార్థి అత్యాచారంపై స్పందించలేని హోమ్ శాఖ మంత్రి

### - కూటమి ప్రభుత్వంలో శాంతి భద్రతలు పూర్తి విఫలం..

### - వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు జిమ్మానిపల్లి నరసింహమూర్తి..



మడకశిర, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లాలో 9వ తరగతి దళిత విద్యార్థి పై 18 మంది అత్యాచారం చేస్తే దళిత హోమ్ మినిస్టర్ అయి ఉండి దళిత బిడ్డకు అన్యాయం జరిగితే కనీసంఆకుటుంబాని కి భరోసా కల్పిస్తూ మనోధైర్యం కల్పించకపోగా నేడు సుపరిపాలన తొలి అడుగు అంటూ ఆమె సత్య సాయి జిల్లా మడకశిర కు రావడం విడ్డూరంగా ఉందని వైయస్సార్సీపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జిమ్మానిపల్లి నరసింహమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి అనంతపురం జిల్లాలో గిరిజన అమ్మాయి తన్మయి మిస్సింగ్ అయిందని తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయగా దాదాపు నాలుగు రోజులైనా ఆచూకీ పోలీసులు తెలుపకపోగా అంతలోనే ఆ అమ్మాయిపై యాసిడ్ పోసి ఒక అగంతకుడు హత్య చేయడం జరిగిందని అదేవిధంగా హిందూపురం నియోజకవర్గం లో అత్తా కోడల పై అత్యాచారం వంటి వి అనేక సంఘటనలు ఉమ్మడి అనంతపురం జిల్లాలో చోటు చేసుకుంటున్నప్పటికి, అత్యాచారాలపై స్పందించకుండా మంత్రి నారా లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగానికి ప్రాధాన్యత ఇస్తూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పక్కన పెడుతూ రాష్ట్రంలోని లా అండ్ ఆర్డర్ ను పక్కదోవ పట్టిస్తూ,నిర్వీర్యం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా పూర్తిగా హోం మినిస్టర్ గా మీరు బాధ్యత తీసుకోవాలని వైయస్సార్ పార్టీ జిల్లా ఎస్సీ విభాగం తరపున ఆయన డిమాండ్ చేశారు.

## ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

### - నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు కురుబ శేషాద్రి



మడకశిర,మేజర్ న్యూస్: వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం వై ఎస్ జగన్ మోహన్ రెడ్డికి నానాటికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక , రాజకీయంగా ఎదుర్కోలేక , జగన్ కు అత్యంత సన్నిహితులుగా ఉన్న వైసీపీ కీలక నాయకులను కక్షపూరితంగా కూటమి ప్రభుత్వం వారిపై అక్రమ కేసులు బనాయించి వారిని అక్రమంగా అరెస్టు చే చేయడం దారుణమని నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు కురుబ శేషాద్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో వైఎస్ఆర్సిపి నాయకులను అదేవిధంగా మాజీ సీఎం జగన్ కు సన్నిహితంగా మెలుగుతున్న నాయకులను ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తూ, వారిపై నిందలు వేస్తూ వారిపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని ఆయన తెలిపారు. అందులో భాగంగా రాజంపేట పార్లమెంటు సభ్యులు శ్రీ మిథున్ రెడ్డి ని లిక్కర్ స్కాం లో ఆధారాలు లేకున్నప్పటికీ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. కూటమి నాయకులు వైఎస్ఆర్సిపి నాయకులను ఎన్ని విధాలుగా ఇబ్బందులకు గురిచేసినప్పటికీ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పై ప్రజల్లో అభిమానం ఉందని ఈ అభిమానాన్ని ఎవరు చెరపలేరన్నారు. రాబోయే రోజుల్లో కచ్చితంగా ఈ కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని, అక్రమంగా లిక్కర్ కేసులో అరెస్టు అయినా ఎంపీ మిథున్ రెడ్డి త్వరలోనే విడుదల అవుతారని నియోజకవర్గ వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులు కురుబ శేషాద్రి తెలిపారు.

## అధికారులను కలిసిన మార్కెట్ యార్డ్ చైర్మన్



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఇటీవల కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్గా ఎంపికైన జనసేన పార్టీ నాయకుడు పూల శివ ప్రసాద్, పలువురు అధికారులను మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో కలిశారు. తొలుత పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛమంద చేశారు. అనంతరం డిఆర్ఓ ను, పుట్టపర్తి తాసిల్దార్ కళ్యాణ్ చక్రవర్తిలను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినం దనలు తెలిపారు. అనంతరం పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి ని కలిసి పుష్ప గుచ్ఛ వంద చేసి అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వం తనను గుర్తించి కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎంపిక చేయడం పట్ల మీకు రుణపడి ఉంటానని తెలియజేశారు. ఈ సందర్భంగా పూల శివ ప్రసాద్ మాట్లాడుతూ నా ఎంపికకు కృషిచేసిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి రాష్ట్ర, జిల్లా, మండల, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న నిరాహారదీక్ష

పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లో ఐక్య మాదిగ సమాజ్ ఆధ్వర్యంలో ఆర్టీటీ ఎఫ్ సీ ఆర్ఏను పునరుద్ధరించాలని చేపట్టిన నిరాహార దీక్షలు ఆదివారం 7వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఐఎంఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు వంకరాజుకాలువ వెంకటేష్ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్టీటీ ఎఫ్ సి ఆర్ఎ పునరుద్ధరణకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజుకుమార్, వీపీ వెంకటరాముడు, రంగనాయకులు, వికలాంగుల సంఘం నాయకులు కేశవ, నాగభూషణం దీక్ష చేపట్టారు.


19
YEAR
ANNIVERSARY
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
నేటి దినపత్రిక సూర్యకు
19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిజాలను నిర్భయంగా రాస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతూ..
దినదినాభివృద్ధి చెందుతున్న నేటి దినపత్రిక సూర్యకు
మరియు పత్రిక యాజమాన్యానికి, పాత్రికేయులకు,
పాఠకులకు, నియోజకవర్గ ప్రజలకు
19th
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కె.విశ్వజ్యోతి
మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్, ఉమ్మడి అనంతపురం జిల్లా
పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ
ఉద్యోగులు, సిబ్బంది
ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన తలారి మస్తానప్ప



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం రైతు సహకార సొసైటీ చైర్మన్ గా నియమించినందుకు గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం, మండలం ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామికు తలారి మస్తానప్ప ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తలారి మస్తానప్ప మాట్లాడుతూ నన్ను గుంతకల్లు మండలం రైతు సహకార సొసైటీ చైర్మన్ గా నియమించినందుకు హృదయపూర్వక ధన్యవాదములు అని, తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరిని తెలుగుదేశం పార్టీ గుర్తిస్తుందని, నాకు అప్పచెప్పిన పదవిని భయం గాని పక్షపాతం గాని ఎలాంటి రాగద్వేషాలు లేకుండా నిర్వహిస్తానని అలాగే పార్టీ శ్రేయుల్ని, కార్యకర్తలని, అందరిని కలుపుకొని పోతామని తెలియజేశారు.

## ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

### వైఎస్ఆర్సిపి యువజన, విద్యార్థి విభాగం నాయకులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు వై వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి యువజన విభాగం గుంతకల్ నియోజకవర్గం అధ్యక్షుడు అబ్దుల్ బాసిద్, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్ లు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని కూటమి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఎలాంటి ఆధారాలు లేనప్పటికీ కావాలనే కక్ష సాధింపు ధోరణితో అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచినప్పటికీ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేయకపోగా కేవలం ప్రశ్నిస్తున్నారనేటువంటి నేపముతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన కార్యకర్తల పైన అక్రమ అరెస్టులు చేస్తూ దాడులు చేస్తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి నారా లోకేష్ ప్రవేశపెట్టినటువంటి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి చుట్టూ ఉన్నటువంటి నాయకులను టార్గెట్ చేస్తూ ఎలాంటి ఆధారాలు లేకున్నప్పటికీ కావాలనే వారిపైన అక్రమ అరెస్టులు చేయటం నియంతృత్వానికి పరాకాష్ట అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా కమిటీ సభ్యుడు సాయి సునీల్, విద్యార్థి విభాగం గుంతకల్ నియోజవర్గ అధ్యక్షుడు నక్క నాగప్ప, బీసీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు రంగనాయకులు, ఎస్టీ సెల్ నియోజవర్గ అధ్యక్షుడు కొనకొండ్ల అంజి,ఐటి వింగ్ నియోజవర్గ అధ్యక్షుడు సూర్య రెడ్డి, వైయస్ఆర్సీపీ పట్టణ ఉపాధ్యక్షుడు శివ, కార్యదర్శి సూర్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి బాధితులు సద్వినియోగం చేసుకోవాలి

### తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అనారోగ్యం బాధితుల సౌకర్యార్థం ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందించే ఆర్థిక సాయం బాధితులు సద్వినియోగం చేసుకోవాలని తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు తెలిపారు. నియోజకవర్గం లోని విడపనకల్ మండలం తో పాటు బెలుగుప్ప, కూడేరు మండలాలకు చెందిన 29 మంది లబ్ధిదారులకు రూ.21.90 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శనివారం పయ్యావుల శ్రీనివాసులు తన చేతుల మీదుగా అందజేశారు. పేదల సంక్షేమం కోసమే కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఆయన తెలిపారు. మీకు కష్టం వచ్చినప్పుడు మేము మీ కుటుంబానికి అండగా నిలుస్తామన్న హామీకి కట్టుబడి నట్లు గుర్తు చేశారు. ఆరోగ్య సమస్యల కారణంగా ఎదురవుతున్న ఆర్థిక భారం నుంచి ఉపశమనం కలిగించేందుకే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత అందిస్తున్నట్లు పయ్యావుల శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా

# ఉద్యమ కార్యాచరణ

### సిపిఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్మార్ట్ మీటర్ల బిగింపుకు వ్యతిరేకంగా త్వరలో ఉద్యమ కార్యాచరణ చేపడతామని, ఈ ఉద్యమానికి అన్ని ప్రజా సంఘాలు కలిసి రావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయం దివంగత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో బి. మురళి అధ్యక్షతన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణమూర్తి తో కలిసి ఓ నల్లప్ప మాట్లాడుతూ ప్రతి ఇంటిలో దోపిడీకి ఆస్కారం కలిగించే విధంగా ఆదాని విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించి ప్రజలపై తీవ్రమైన భారాన్ని మోపిందన్నారు. మోడీ ప్రభుత్వ ఆదేశాలకు తొలొగ్గి గత వైకాపా ప్రభుత్వం స్మార్ట్ మీటర్లకు ఒప్పందాలు చేసుకుని ఆదాని సంస్థ కు టెండర్లను కట్టబెట్టి, భారీ కుంభకోణానికి పాల్పడిందని విమర్శించారు. అందుకే గత ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నికల్లో తిరస్కరించాలని గుర్తు చేశారు. ఆనాడు స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని పిలుపునిచ్చిన చంద్రబాబు ప్రస్తుతం మీటర్లను బిగించాలని ఆదేశించడం సరైన విధానం కాదన్నారు. విద్యుత్ బారాలను తగ్గిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ ఏడాది రూ.15,485 కోట్ల సర్దుబాటు చార్జీల అదనపు భారాన్ని మోపి, సర్దుబాటు చార్జీలు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో భరించలేని విద్యుత్ చార్జీలు వస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్లు బిగించిన అనంతరం దుకాణాలు, చిన్న పరిశ్రమలకు రెండు, మూడు రెట్లు, కొందరికి



పదిరెట్లు చార్జీలు పెరిగినట్లు చెప్పారు. మీటర్లకు అయ్యే ఖర్చు రూ.10వేల నుంచి రూ.17వేల వరకు దశలవారీగా వినియోగదారులపై మోపడం దారుణమని మండిపడ్డారు. అధిక విద్యుత్తు వినియోగించే సమయాల్లో అధిక రేట్లు నిర్ణయించి వసూలు చేయడం అన్యాయం అన్నారు. ప్రీ పైడ్ మీటర్ల వల్ల అందరిపై అధిక భారం పడుతుందని, కరెంట్ బిల్లులు ఆన్లైన్లో పంపడం వల్ల బిల్లులకు జవాబుదారీతనం ఉండదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అందుకే ఆదాని స్మార్ట్ మీటర్లు, సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని, ఇంటికి స్మార్ట్ మీటర్ బిగించడాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. పాత మీటర్లనే కొనసాగిస్తూ, గత రీడింగ్ పద్ధతిని అమలు చేయాలని, నివాస గృహాలకు స్మార్ట్ మీటర్లు వద్దని, దుకాణాలకు, సంస్థలకు ఏర్పాటు చేసిన మీటర్లు తొలగించాలని డిమాండ్ చేశారు. సర్దుబాటు చార్జీలను పూర్తిగా రద్దు చేయాలని విద్యుత్ వినియోగదారులను సిపిఎం పార్టీ చైతన్యం చేస్తున్నట్లు చెప్పారు. స్మార్ట్ మీటర్ల బిగింపుకు వ్యతిరేకంగా త్వరలో చేపట్టే ఉద్యమానికి కొన్ని ప్రజా సంఘాలు కలిసి రావాలని జిల్లా కార్యదర్శి ఓ. నల్లప్ప మరోసారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్, ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి, మండల కమిటీ సభ్యులు సీనప్ప, వీరాంజనేయులు, సిద్ధప్ప, రవి తదితరులు పాల్గొన్నారు.

## నషాముక్తుభారత్ కార్యక్రమంలో అనంత ఎన్జీవోలు

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్ :** భారత దేశ కేంద్ర యువజన మరియు క్రీడా శాఖ మంత్రి శాఖ ఆధ్వర్యంలో ఆ శాఖ మంత్రి మాన్సిక్ మాండవియా, సహాయ శాఖ మంత్రి రక్షా నిఖిల్ అధ్యక్షతన దేశ ఆధ్యాత్మిక రాజధాని అయిన వారణాసి నందు గల రుద్రాక్ష మండపం నందు ఈ నెల 18వ తేదీ నుండి 20వ తారీకు వరకు నషా ముక్తి భారత్ అనే కార్యక్రమం ద్వారా మూడో రోజుల పాటు ఒక శిక్షణా శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ మూడు రోజులపాటు నిర్వహించిన ఈ సదస్సును పాల్గొనే అవకాశాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి అనంతపురం జిల్లాకు సంబంధించిన మై భారత్ అనుబంధ సంస్థలైన ప్రగతి పదం, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ఆ నలుగురు సేవా సమితి బృందం వారిని ఎంపిక చేయడం జరిగింది. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు కేంద్ర క్రీడా మరియు యువజన శాఖ మంత్రి ఆధ్వర్యంలో "నశాముక్త భారత్" అనే కార్యక్రమం ద్వారా దేశం నందు దాదాపు 113 స్వచ్ఛంద సంస్థల సభ్యులను ఆహ్వానించడం జరిగింది. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణ శిబిరం నందు కేంద్ర మంత్రులు, ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర మంత్రులు మరియు వారితోపాటు డ్రగ్స్ కంట్రోల్ కమిటీ వారు పాల్గొని ఈ మూడు రోజులు డ్రగ్స్ మరియు గాంజా మత్తు పదార్థాలు భారత దేశంలో ఏ విధంగా వాడబడుతున్నాయి. డ్రగ్స్




వాడడం వల్ల జరిగే నష్టాల గురించి మరియు మాదక దవ్యాలను నివారించడానికి ఏమి చేయాలని భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం జరిగింది. పెద్ద ఎత్తున ఈ సదస్సు నందు యువత పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో మై భారత్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కోఆర్డినేటర్ బిసాటి భరత్, ప్రగతి పదం యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జయ మారుతి, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు సుంకర రమేష్, కార్యదర్శి రఘు, రాయల్ రంగ ఆ నలుగురు సేవా సమితి అధ్యక్షుడు మంజుల వెంకటేష్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

### ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుత్తి, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి ప్రజాసంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. ఆదివారం మండలంలోని కొత్తపేట గ్రామంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యాక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, అయన తనయుడు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు గ్రామ నాయకులు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకోని ఎడాది పాలనలో ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ విద్వంస పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. కూటమి ప్రభుత్వం ఆధికారంలోకి వచ్చాక అన్ని



రంగాలను పునఃవ్యవస్థీకరించుకోవాల్సి వచ్చిందన్నారు. చంద్రబాబు తన అనుభవంతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని వివరించారు. గ్రామంలో సిమెంటు. రోడ్లు వేయాలని మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాగా సానుకూలంగా స్పదించి, రోడ్లు వేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షుడు యంకే చౌదరి, మండల కన్వీనర్ బర్ధివలి వలి మార్కెట్ యార్డు చైర్మన్ ప్రతాప్, అసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, ప్రధాన కార్యదర్శి పల్లా సాంబశివ యాదవ్, సర్పంచ్ గురుమాస్తాన్, డీలర్ సూరి, టిడిపి నాయకులు ఇసాక్, సూర్యనారాయణ, మాబుతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కష్టకాలంలో తోడుండే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుంది - వైయస్సార్ సిపి సమన్వయకర్త మెట్టు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తోడుంటే కార్యకర్తను పార్టీ ఎప్పుడు మరువదని వారికి గుర్తింపు లభిస్తుందని రాయదుర్గం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి అన్నారు. కనేకల్ వైఎస్ఆర్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం పట్టణం నందు ఆదివారం శ్రీ చిక్కణ్ణేశ్వర స్వామి కల్యాణ మండపం, నందు మండల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉరవకొండ వైఎస్ఆర్ పార్టీ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి మరియు మెట్టు గోవిందరెడ్డి హాజరయ్యారు. అనంతరం కార్యకర్తలు అందరూ కలిసి నాయకులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో సర్పంచులు, ఎంపీటీసీలు రాష్ట్ర జిల్లా నియోజకవర్గం నుండి ఎన్నుకోబడిన వివిధ అనుబంధ విభాగల అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులతో కలిసి, రికాలింగ్ చంద్రబాబు బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ



క్యూఆర్ కోడ్ ను మెట్టు గోవిందరెడ్డి ప్రారంభించారు. అనంతరం సభను ఉద్దేశించి మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో సూపర్ సిక్స్ ఫెయిల్ అయిందని చేసిన వాగ్దాలను సరిగా అమలు చేయడం లేదని జగన్ ప్రభుత్వములో ప్రతి ఒక్కటి నెరవేర్చమని అందుకే వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని కార్యకర్తలకు అందరూ కలిసిమెలిసి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కన్నారి ఉషారాణి, జయరాం రెడ్డి, మాజీ కన్వీనర్ ఆలూర్ చికన్న, మారంపల్లి మారన్న, ఆర్కి బద్రీనాథ్, రచ్చు మర్రి హళ్లి నాగరాజు, ఆది, సద్గురు, చంద్రశేఖర్ రెడ్డి, వేమన్న తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని పులగంపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఇటుకులు. గంగప్ప బత్తల పల్లి ఆర్ డి టి ఆసుపత్రి లో చికిత్స పొంది, కుడి కాలు తీసివేయడం జరిగిం ది. అనంతరం ఆయన స్వగ్రామానికి వచ్చిన విషయం తెలుసుకున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గంగప్పను పరామర్శించి, ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకోవడం జరిగింది.తెలుగు దేశం పార్టీ మీకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని మీరు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పిస్తూ.. కుటుంబ సభ్యుల క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర, డాక్టర్ బుట్టి నాగ భూషణం నాయుడు, సర్పంచ్ రమావత్ భారతి చాంప్ల నాయక్, సలాం ఖాన్ , రమణారెడ్డి, కేశవరెడ్డి, రమణ, రెడ్డిపల్లి నాయుడు, పెద్దప్ప య్య నాయుడు, శివప్రసాద్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ఎన్ నరసింహులు, అరవింద్ బాబు, పుట్ల రవీంద్ర, చంద్రారెడ్డి, సుబ్బి రెడ్డి, రామప్ప, కె. భయా రెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



లేపాక్షి, మేజర్ న్యూస్ : మండలం బిసలమానేంపల్లి పంచాయతీలోని వెంకటాపురం గ్రామానికి చెందిన గంగాదరప్ప రోడ్డు క్రాస్ చేస్తుండగా ద్విచక్ర వాహనం ఢీకొనడం జరిగింది. ఈ ప్రమాదంలో గాయపడిన ఆ వ్యక్తిని వెంటనే అందుబాటులో ఉన్న1033 హైవే అంబులెన్స్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఆయ నను హిందూ పురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం లో గంగాదరప్ప కాళ్లకు రక్త గాయాలయ్యాయి.

## విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గుంజే పల్లి ఎస్సీ కాలనీ వద్ద పాడి రైతు భాస్కర్ కు చెందిన ఆవు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందినట్లు ఆదివారం బాధిత రైతు తెలిపారు. బాధితుడు భాస్కర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సుమారు సంవత్సరం క్రితం తమ జీవనోపాధి కోసం రూ. 80 వేలు వెచ్చించి పాడి ఆవు ను కొనుగోలు చేయ డం జరిగిందన్నారు. పాల విక్రయం ద్వారా జీవనం సాగిస్తున్నానని, ఆదివారం తెల్లవారుజామున చినుకులు పడుతున్న సమయంలో కాలనీ సమీపంలో గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఎర్త్ వైర్ కు విద్యుత్ ప్రసారం జరిగిందని, ఆవు వైరును తాకడం తో విద్యుత్ షాక్ కొట్టడంతో మృతి చెందిందన్నారు జీవనోపాధి కోల్పోయిన తమ కుటుంబానికి ప్రభుత్వం సహాయం అందించాలని రైతు కోరారు.

## అనారోగ్యంతో గేదె మృతి



అగళి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కరదాసనపల్లి గ్రామంలో రామంజీ అనే పాడి రైతుకు చెందిన గేదె అనారోగ్యంతో శనివారం మృత్యువాత పడినట్లు పాడి రైతు విలపించారు. మండలంలో పశువైద్యాధికారి లేకపోవడంతో ను ఇన్సూరెన్స్ సౌకర్యం లేకపోవడంతో తను తీవ్రంగా నష్టపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు సంవత్సరాల నుంచి మండలంలో పశువైద్యాధికారి లేకపోవడంతో తనలాగా ఎంతోమంది పాడి రైతులు నష్టపోయారని తెలిపారు. వైద్యాధికారి అందుబాటులో ఉండి గేదెకు చికిత్సలు అందించి ఉంటే తాను నష్టపోయే వాడు కాదన్నారు. కనీసం ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి ఉంటే కూడా నష్టపోవడానికి వీలు ఉండేది కాదన్నారు. స్థానికంగా పశువైద్యాధికారుల అందుబాటులో లేకపోవడంతో కర్ణాటక ప్రాంతం శిర పట్టణం నుంచి వైద్య అధికారులను పిలిపించి చికిత్సలు చేయించిన కూడా గేదెను కాపాడుకోలేకపోయానని తెలిపారు. చికిత్సల కోసం మరో 25 వేలు ఖర్చు చేసినట్లు రైతు వివరించారు. మడకశిర అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పాడి రైతుల పట్ల కూడా న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని రైతు రామాంజి కోరారు.

## ఒడ్డు కింద తండాలో విషాద ఛాయలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధి ఏడీ సీసీ ఉద్యోగి రమేష్ నాయక్ శనివారం రాత్రి చెందడం జరిగింది. ఆదివారం వారి స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. పలువురు నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అంత్యక్రియల సందర్భంగా గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఒడ్డు కింద తండాకు చెందిన రమేష్ నాయక్ ఏడీసీసీ లో విధులు నిర్వహిస్తున్నారని, విధి నిర్వహణ అనంతరం శనివారం అనంతపురం లోని ఇంటికి వెళుతుండగా సాయినగర్ లో విద్యుత్ గురై మృతి చెందడం జరిగింది. ఆదివారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చినగాని నరసింహ యాదవ్, ఏడీసీసీ చైర్మన్ కేశవరెడ్డి, టిడిపి నాయకులు రామలింగారెడ్డి, గ్రామ పెద్దలు మునిస్వామి నాయక్, జీవుల నాయక్, రఘునాథనాయుడు నివాళులర్పించారు. మృతుడి బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయండి : సిపిఐ

## - మండల సిపిఐ నూతన కమిటి ఏకగ్రీవంగా ఎంపిక

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండల సిపిఐ 4 వ మహాసభ మండల కార్యదర్శి పెద్దయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.మండల మహాసభకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ముందుగా మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం మోడల్ స్కూల్ సర్కిల్ లో మహాసభను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ వాగ్దానాలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నియోజవర్గ కార్యదర్శి టి. నారాయణస్వామి మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గంలోని హెచ్ ఎల్ సి కాలువ ద్వారా ప్రతి ఎకరాకు నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. సుపరి పాలన ఏక్కడ జరిగిందో చూపించాలని ఆయన డిమాండ్ చేశారు.

**సిపిఐ నూతన మండల కమిటి ఎంపిక..**

పుట్లూరు మండలం సిపిఐ నూతన కమిటిని 13 మందితో




ఏకగ్రీవంగా ఏంపిక చేశారు.నాలుగవ సారి మండల కార్యదర్శిగా డి.పెద్దయ్య ఏంపికయ్యారు. మండల సహాయ కార్యదర్శులుగా పెద్దిరాజు,బాలును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీనివాసరావు, చిన్న తిరుపతయ్య, ఈశ్వరయ్య, ఓబులపతి, శాంత కుమారి, రమేష్, పెద్దన్న, వెంకట శివ, దావీద్, దేవరాజు, నడిపి నారాయణ, బలరాముడు, నారాయణ, బాల ఓబులేసు,లక్ష్మినారాయణ, వెంకటేష్, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ముదిగుబ్బలో ఎక్స్ ప్రెస్ రైళ్లను ఆపాలంటూ తీర్మానం

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ముదిగుబ్బ రైల్వే స్టేషన్ లో ప్రయాణికుల సౌకర్యార్థం ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆపాలని, మౌలిక వసతులు కల్పించాలని ఆదివారం స్థానిక రైల్వే స్టేషన్ లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో తీర్మానాలు చేసి ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు స్థానిక రైల్వే స్టేషన్ అభివృద్ధి కమిటీ చైర్మన్ సోమల ప్రకాష్ తెలిపారు. ముదిగుబ్బ రైల్వే స్టేషన్ మీదుగా నిత్యం వందలాది మంది ప్రయాణికులు ఇతర పట్టణాలకు, నగరాలకు, విద్యా, వైద్య, ఉపాధి, వ్యాపార, అవసరాల నిమిత్తం రాకపోకలు సాగిస్తున్నారన్నారు. మండల పరిధిలోని గ్రామాలతో పాటు చుట్టుపక్కల మండలాల చెందిన ప్రయాణికులకు ముదిగుబ్బ స్టేషన్ సౌకర్యంగా ఉందన్నారు. ప్రయాణికులు సౌకర్యార్థం ముదిగుబ్బ స్టేషన్ మీదుగా ప్రయాణించి ముంబై నాగర్ కోయిల్ ఎక్స్ప్రెస్, సికింద్రాబాద్ తిరుపతి, సెవెన్ హిల్స్ ఎక్స్ప్రెస్ ముదిగుబ్బలో స్టాపింగ్ ఏర్పాటు చేయాలని, ప్రయాణికుల సౌక ర్యార్థం క్యాంటీన్, దుకాణాల ఏర్పాటు, వసతుల కల్పనకు ఏకగ్రీవంగా తీర్మానించారు జరిగిందన్నారు. ఈ తీర్మానాన్ని రైల్వే ఉన్నతాధికా



రులకు, ప్రజా ప్రతినిధులకు నివేదించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ రైల్వే స్టేషన్ అభివృద్ధి కమిటీ సభ్యులు వెంగమనాయుడు, చంద్రశేఖర్ రెడ్డి, జై నందన్ రెడ్డి, రాధాకృష్ణ, రామాంజి నాయక్, స్టేషన్ సూపర్డెంట్ నాగ భూషణ తదితరులు పాల్గొన్నారు.

## విన్సెంట్ ఫెర్రర్ నగర్‌లో ఘనంగా చిన్న పీర్ల పండగ

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం 23వ డివిజన్ విన్సెంట్ ఫెర్రర్ నగర్ లో చిన్న పీర్ల పండగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. డివిజన్ లో వెలసిన హసేన్ హుస్సేన్, ఇమామ్ కాసిం, అల్లావలి, వన్నూర్ వలి, స్వాములకు ప్రత్యేక పూలు తో అలంకరణతో చేసి స్వాములను పురువీదుల గుండా ఊరేగించారు,పీర్ల పండగను మత సామరస్యాన్ని ప్రతిబింబించే పండుగగా భావించి దాని మౌలిక ఆధ్యాత్మిక నేపథ్యాన్ని పక్కన పెట్టి ఉత్సాహంగా జరుపుకున్నారు. డివిజన్ పరిసరాల్లోని పాత చెట్లను దేవునికి బలిగా అర్పిస్తూ పెద్ద మంటలు రేపారు. సుమారు వారం రోజులు పాటు కొనసాగిన ఉత్సవాల అనంతరం అగ్నిగుండం చుట్టూ పీర్ల ఊరేగింపులు నిర్వహించి ప్రజలు తమ కోరికలు నెరవేర్చుకోవాలన్న మొక్కుబాటుగా మండుతున్ననిప్పుల పై నడిచరు. ఈ సంప్రదాయాన్ని గత 40 సంవత్సరాలుగా పాటిస్తున్నారు. కార్యక్రమంలో ప్రభాకర్ నాయుడు, దాసరి సాయిరాం, రాముడు,కూల్ డ్రింక్ భాషా, కాటమయ్య, బోయ మురళి, హర్ష బబ్లు, ఫిరోజ్, ముల్లాసాబ్ మస్తాన్, సాయిప్రసాద్, బోయ రమణ, తదితరులు పాల్గొన్నారు.



## దూదేకుల ఉద్యోగుల సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

### - జిల్లా అధ్యక్ష , కార్యదర్శులుగా సి. మస్తాన్, షేక్షావలి ఎన్నిక




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా దూదేకుల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశం ఆదివారం నగరంలోని ఆ సంఘం కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు పగడాల సిద్దయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దూదేకుల విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, విద్య ద్వారానే ఏదైనా సాధ్యమని సూచించారు. దూదేకులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా దూదేకుల ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా సి మస్తాన్ , ప్రధాన కార్యదర్శిగా షేక్షావలి , కోశాధికారిగా బాబయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వర్కింగ్ ప్రెసిడెంట్ గా అక్బర్ , గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ బ్రహ్మం, ఉపాధ్యక్షులుగా బాబయ్య ,రవీంద్ర, బావాజీ, నబి రసూల్, బాబా, రాజకుల్లాయప్ప, దస్తగిరి, వన్నూర్ బీ, అల్లాబకాష్ మహబూబ్ బాషా, సుభాన్, వజీర్ భాషా, భాషా,రఫీ,తదితరులను కమిటీ ఉపాధ్యక్షులుగాను, కార్యదర్శులుగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో దూదేకుల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చమన్ సాహెబ్ కుమారుడు ఉమర్ ముక్తియార్ , పిడి సలీం, సంఘ నాయకులు ఖాసిం , మహబూబ్ సాహెబ్ , రఫీ వన్నూరప్ప చాంద్ భాషా తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా కంటి వైద్య నిపుణులు అబ్దుల్ అబీద్ 250 మంది రోగులను పరీక్షించారు. అవసరమైన మం దులు ఉచితంగా అందజేశారు. వీరిలో 70మందికి శస్త్ర చికిత్స అవసరమని పేర్కొ న్నారు. 70 మందికి ఆసుపత్రి తరపున ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని ఆయూష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ మురళీకృష్ణ, రఘువీర్రావు, పత్రా్శీనివాసులు, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కుట్రతోనే మిథున్ రెడ్డి అరెస్టు

### - వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చుక్కలూరు దిలీప్ రెడ్డి



పామిడి, మేజర్ న్యూస్: రాజకీయ కుట్రలో భాగంగానే ఎంపీ మిథున్ రెడ్డి ని అరెస్టు చేశారని వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చుక్కలూరు దిలీప్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో ఆరోపించారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగం నడిపిస్తోందన్నారు. మిధురెడ్డి ని రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేకనే ఇలా అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కుట్ర రాజకీయాలు మాను కోవాలని హితవు పలికారు. ఇలా ఎన్ని అక్రమ కేసులు బనాయించినా భయప దేదిలేదని ఆయన తెలిపారు.

## హెూరా హెూరీగా క్రికెట్ పోటీలు




కదిరి, మేజర్ న్యూస్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించిన క్రికెట్ పోటీలు హెూరాహెూరీగా జరిగాయి. అండర్ 12 విభాగం మొదటి పోటీ లో రైజింగ్ స్టార్స్ జట్టు 93 పరుగులు చేశారు. లిటిల్ తంధర్స్ జట్టు 8 వికెట్లు కోల్పోయి విజయం అందుకొన్నారు. మరో మ్యాచ్ లో సీనియర్స్ జట్టు తాకిబ్ సెంచరీ ( 102), రేవంత్ (43) సహాయంతో 20 ఓవర్లలో 188 పరుగులు చేశారు. తరువాత బ్యాటింగ్ చేసిన అండర్ 19 జట్టు కేవలం 120 పరుగులు మాత్రమే చేశారు. తరుణ్ 43 దేవేంద్ర 24 రాణించారు. మ్యాచ్ అనంతరం ప్రతిభావంతులైన క్రికెటర్లు వినయ్, ఫర్హాన్ లకు రంజీ క్రీడాకారుడు గిరినాథ్ రెడ్డి షర్ట్స్ అందించారు... ఈ పోటీలు సీనియర్ క్రీడాకారులు, తల్లిదండ్రులు వీక్షించారు.


## హెూంశాఖ మంత్రి పర్యటనను జయప్రదం చేయండి..

### - మండల కన్వీనర్ కళ్ళు మరి నాగరాజు



మడకశిర,మేజర్ న్యూస్ : నేడు రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత నియోజకవర్గ పర్యటనను జయప్రదం చేయాలని నియోజకవర్గ కూటమి నాయకులకు మండల కన్వీనర్ కళ్ళు మరి నాగరాజు సూచించారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వం లో ఏడాది పాలనలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం దిశగా నిర్వహిస్తున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కూటమి నాయకులు, తెలుగు సీనియర్ నాయకులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మండల్ తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు, జన్మభూమి కమిటీ సభ్యులు, బూత్ క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, ఆయకట్టు అధ్యక్షులు, డైరెక్టర్లు, డీలర్ సంఘం అధ్యక్షులు, డీలర్లు, పార్టీ అనుబంధ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

## మిథున్ రెడ్డి అరెస్ట్ కక్షపూరితమే : హలుకూరు కాంతరాజు



అమరాపురం మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కి వస్తున్న ప్రజాదరణ ఓర్వలేక, రాజకీయంగా ఎదుర్కోలేక,అత్యంత సన్నిహితులుగా మెలుగుతున్న కీలక నాయకులను కక్షపూరితంగా, ఏదో ఒక విధంగా ఇబ్బందులు పాలు చేయాలని, రోజుకొక నాటకం ఆడుతూ రోజుకొక నిందలు వేస్తూ వేధిస్తున్నారు. అందులో భాగంగానే అత్యంత ఆప్తులు సోదరుడి సమానులైన రాజంపేట పార్లమెంటు సభ్యులు శ్రీ మిథున్ రెడ్డి ని లిక్కర్ స్కాం లో ఆధారాలు లేకున్నప్పటికీ అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర బీసీ సెల్ విభాగం ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు తెలిపారు. అలానే న్యాయం గెలిచి మిథున్ రెడ్డి అతి కొద్ది రోజుల్లోనే బయటికి వస్తారని జోస్యం చెప్పారు. మీరు ఎన్ని విధాలుగా మా నాయకులను ఇబ్బంది పెట్టాలని చూస్తున్న మా నాయకుడి పై ప్రజల్లో విశ్వాసం ఉందని, కచ్చితంగా న్యాయం గెలుస్తుందన్నారు. మా పార్టీ కార్యకర్తలు ఎవరు అధైర్య పడకుండా, ఘర్షణలకు తావివ్వకుండా సంయమనం పాటించాలన్నారు. కచ్చితంగా రాబోవు రోజుల్లో ఈ కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతాం, అందరం సమిష్టిగా కృషి చేసి పార్టీ ని సంస్థాగతంగా బలం చేసుకొని పార్టీని గెలుపు వైపు నడిపిద్దాం అన్నారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేసుకోవటానికి కృషి చేద్దాం అంటూ ఆయన పిలుపునిచ్చారు.

## ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన ఏడిఏ




కదిరి, మేజర్ న్యూస్: కదిరి పట్టణంతోపాటు కదిరి రూరల్ మండలం లో ఉన్న ఎరువులు షాపులను, పురుగు మందుల దుకాణాలను మంగళ వారం కదిరి ఏడిఏ జే. సనావుల్లా, కదిరి వ్యవసాయ అధికారి శ్రీహరి నాయక్ లు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా న్యూ శ్రీనివాస ఫర్టిలై జర్స్, శ్రీ లక్ష్మీ శ్రీనివాస ఫర్టిలైజర్ దుకాణాలు తనిఖీ చేయగా ఆ దుకాణాలలో స్టాక్ రిజిస్టర్లు, బిల్బు క్కులు , ప్రధాన సర్టిఫికెట్లు ఈ-పాస్ మిషన్, స్టాక్ రిపోర్టు పరిశీలించగా అందులో 3.795 మెట్రిక్ టన్నుల ఎరు వులకు సంబంధించి ప్రధాన సర్టిఫికెట్లు, లైసెన్సులో ఇంక్లూజన్ చేయలేదని తేలింద న్నారు. 3.795 మెట్రిక్ టన్నుల ఎరువుల ధర 7,56,000రూపాయల ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగింది. రైతులు ఎరువుల గాని, పురు గు మందులు, విత్తనా లు కొనడానికి వస్తే ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువగా విక్రయిం చినా, రికార్డులు సరిగా నమోదు చేయకపోతే, రైతులకు ఎరువులు తీసుకున్న ప్పుడు రసీదులు ఇవ్వకపోయినా, రికార్డు పూర్వకంగా దొరికితే చట్టపర మైన చర్యలు ఎరువుల దుకాణం దారులకు, పురుగుమందుల దుకా ణం దారులకు, విత్తన దుకాణందారులకు హెచ్చరిం చడం జరిగింది.

## ఎర్రదొడ్డి గంగమ్మ తల్లిని దర్శించుకున్న ఆలూరు సాంబశివారెడ్డి



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల వైకాపా యువజన విభాగం నాయకుడు దుద్దకుంట భాస్కర్ రెడ్డి ఎర్రదొడ్డి శ్రీ గంగమ్మ వద్ద ఇచ్చిన విందు కార్యక్రమంనకు వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ముందుగా ఏర్రదొడ్డి శ్రీ గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విందు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో శింగనమల మండల వైకాపా సీనియర్ నాయకుడు బొమ్మన శ్రీరామిరెడ్డి,మైనార్టీ నాయకులు మర్తాడు ఆలీభాషా, అప్పేచర్ల అబ్దుల్ , నాయకులు కొప్పెర్ల గొల్లారెడ్డి, రామకృష్ణారెడ్డి, గురుమూర్తి రెడ్డి ,శివపురం తిరుపతయ్య, జెల్లి శ్రీనివాసులు,నాగవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నవీన్, చిట్టి ,రఫీ, ఆటో దావూద్,లగిశెట్టి రాజు,భాస్కర్ యాదవ్ పాల్గొన్నారు.

## ఘనంగా పీర్ల జల్ది కార్యక్రమం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా మొహరం వేడుకల్లో భాగంగా ఆదివారం జల్ది కార్యక్రమం పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజుల్లో భాగంగా గంధపు సేవ, పీర్ల చావిడిలో పీర్లకు ప్రత్యేక అలంకరణ, చదివింపులు లతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు ఎంతో ఉత్సాహంగా అలా తొక్కుతూ తమ భక్తిని చాటారు. మండల కేంద్రంలో మూడు రోజుల పాటు ఎద్దు లక్ష్మీ నారాయణతో పాటు తన సేవలో భాగంగా అన్నదానం నిర్వహించారు. ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై మక్బుల్ భాష తన సిబ్బందితో ప్రత్యేక రెక్కీ నిర్వహించారు. మండల కేంద్రంలో కార్య నిర్వాహకులు షాకీర్, జిలాన్బా, బావ ఫక్రుద్దీన్, పల్సర్ బాబా, మాలిక్, చిన్న మౌలాలీలు భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లారు.

## వైద్య ఖర్చుల కోసం రూ.20 వేలు ఆర్థిక చేయూత..

### - బాధితురాలు లక్ష్మీదేవిని పరామర్శించిన వడ్డెర నేతలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దండగల మారెప్ప భార్య, కార్యవర్గ సభ్యురాలు దండగల లక్ష్మీదేవి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో గొంతుకు శస్త్ర చికిత్స చేయించుకున్న నేపథ్యంలో శ్రీ సత్యసాయి జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల చక్రపాణి ఆధ్వర్యంలో ఆదివారం సంఘం సీనియర్ నాయకులు, శ్రీవెంకటరమణస్వామి బోర్వెల్స్ అసోసియేషన్ అధ్యక్షులు దళవాయి పెద్ద మారెప్ప, గౌరవాధ్యక్షులు దళవాయి వెంకటనారాయణ ఆమెను పరామర్శించారు. అనంతరం వైద్య ఖర్చుల కోసం ఒక్కొక్కరు 10 వేల రూపాయలు చొప్పున రూ. 20 వేలు ఆర్థిక భరోసా కల్పించి, ఆమెను త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో సంఘం సీనియర్ నాయకులు ఎర్రవంకపల్లి వలిపి గంగులప్ప, గొడ్డలగల శ్రీరాములు (ఎర్రవంక పల్లి) ఉన్నారు.



## మాజీ సైనిక సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం..

### ఘనంగా నామినేటెడ్ పోస్టుల ప్రమాణ స్వీకారోత్సవం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం ఆర్ట్స్ కళాశాల డ్రామా హాల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం మొట్టమొదటి సాధారణ సర్వసభ్య సమావేశం అనంతపురం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు తాండ సాంబశివరావు హాజరయ్యారు. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు మండల అధ్యక్షులు, రాష్ట్ర నలుమూలల నుండి సైనికులు వీరనారీమణులు హాజరై వారి సమస్యలను తెలిపారు. ఈ సందర్భంగా నామినేటెడ్ పదవులు పొందినవారు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రమేష్ రెడ్డి, కోశాధికారి ప్రసాద్, ఎస్ సురేంద్ర, హేమంత, తిమ్మాపేట నల్లపురెడ్డి, రామస్వామి పాల్గొన్నారు.

## తాళ్లకేర గ్రామంలో సూపరిపాలనలో తొలి అడుగు



గుమ్మగట్ట ,మేజర్ న్యూస్: రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న గుమ్మగట్ట మండల కన్వీనర్ గిరిమల్లప్ప క్లస్టర్ ఇంచార్జ్ కాలువ సన్నన్న స్థానిక టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి మరియు సంక్షేమం గురించి అడిగి తెలుసుకున్నారు. దాంతో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చొరవతో మా గ్రామంలో అభివృద్ధి చేశారని. పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గిరిమల్లప్ప, క్లస్టర్ ఇంచార్జ్ కాలువ సన్నన్న,వీరపురం సర్పంచ్ నాగరాజు,బెలోడు సంజీవ,సత్యనారాయణ, పైదొడ్డి రాజు,హనుమంత రెడ్డి, సత్తిరెడ్డి,బెస్త శ్రీరాములు రామాంజనేయులు,ఓబులేశు, వీరభద్రప్ప,కెపి కుంట రాముడు, దేవేంద్ర, బాలు,బద్రి,రామకృష్ణ,సీనప్ప,నరసప్ప, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నిర్లక్ష్యపు వైద్య సిబ్బందిపై సూపరింటెండెంట్ సీరియస్

- వైద్యులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన వైనం
- ప్రభుత్వ సర్వజనసపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం



**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని ఆదివారం మధ్యాహ్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్లక్ష్యపు వ్యవహారంతో రోగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. విధులలో తీవ్ర అలసత్వం వహిస్తున్న వైద్య సిబ్బందిపై మండిపడ్డారు. పీజీ వైద్య విద్యార్థులపై ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ సూచనలు పాటించారా అంటూ వారిపై తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. రోగులకు సేవ చేసేందుకు తాము వచ్చినామని ఇంగిత జ్ఞానాన్ని మరిచిపోయి వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా క్యాజువాలిటీ ఎఎంసి మార్చురీ వార్డ్ ఈసీజీ వార్డ్ సఖి సెంటర్ గైనిక్ వార్డులను ఆయన నిశితంగా పరిశీలించారు. సెక్యూరిటీ సిబ్బందిపై కూడా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి పరిధిలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ విధులు నిర్వహించేవారు అప్రమత్తంగా ఉండాలని అనేకసార్లు సూచించిన తమ ఇష్టానుసారమైన వ్యవహారంతో పద్ధతిని మార్చుకోవడం లేదని మండిపడ్డారు. వైద్య సిబ్బంది ఫోన్ లో మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వ్యవహారాన్ని గమనించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం తానే స్వయంగా స్ట్రెచ్చర్ ను కొంచెం దూరం వరకు ఆయన దానిని తీసుకెళ్లారు. వైద్య సిబ్బంది తీరుపై కూడా ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈసీజీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై ప్రస్తుతం అందుబాటులో లేని వారిపై సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడించారు.

**మధ్యాహ్నం రాత్రి ఆకస్మికంగా తనిఖీ**

ఆదివారం సెలవు దినమైన రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని ఉద్దేశంతో విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ఆదివారం మధ్యాహ్నం రాత్రి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. అత్యవసర విభాగంలో ఉన్న రోగులను ఎప్పటికప్పుడు ఆయా వార్డులకు తరలించేందుకు పెద్ద ఎత్తున చొరవ చూపాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో విధులు నిర్వహిస్తున్న పోలీసులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. సిబ్బందికి సూచనలు చేస్తూ సమస్యలు లేకుండా వైద్య సేవలను అందించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.

# హోంమంత్రి అనిత పర్యటనను అడ్డుకుంటాం

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతల అల్టిమేటం

- కూటమి ప్రభుత్వంలో దళితులు, గిరిజనులకు రక్షణ కరువు
- సామూహిక లైంగిక దాడికి గురైన బాలికకు న్యాయం చేయాలి
- బిడ్డకు జన్మనిచ్చిన బాలికను పరామర్శించేందుకు అనుమతివ్వరా?
- **దళితులకు అన్యాయం జరిగినా పట్టించుకోని ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు, బండారు శ్రావణి**
- అనంతపురం సర్వజనాస్పత్రి ఎదుట వైసీపీ నేతల ఆందోళన
- అడ్డుకున్న పోలీసులు.. వైఎస్ఆర్‌సీపీ నేతల అరెస్ట్



అనంతపురం. క్రైమ్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితులు, గిరిజనులపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గంలోని ఏడుగుర్రాలపల్లిలో సామూహిక లైంగిక దాడికి గురైన దళిత బాలికను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సోమవారం శ్రీసత్యసాయి జిల్లా పర్యటనకు వస్తున్న రాష్ట్ర హోంమంత్రి అనితను అడ్డుకుంటామని హెచ్చరించారు. రామగిరి మండలంలోని ఏడుగుర్రాలపల్లిలో సామూహిక లైంగిక దాడికి గురైన దళిత బాలిక మూడు రోజుల క్రితం అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని అధికార యంత్రాంగం గోప్యంగా ఉంచగా ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన, విద్యార్థి, ఎస్సీ, ఎస్టీ, మహిళా విభాగం నేతలు అనంతపురం సర్వజనాస్పత్రిలో బాలికను పరామర్శించేందుకు వెళ్లారు. అయితే పోలీసులు అడ్డుకోవడంతో ఆస్పత్రి ఎదుటే వారు ఆందోళన చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాష్ట్రానికి హోంమంత్రిగా ఉన్న అనిత దళితురాలై ఉన్నా తమ వర్గానికి న్యాయం జరగడం లేదని అన్నారు. ఇటీవల మహిళా కమిషన్ చైర్‌పర్సన్ జిల్లాకు వచ్చి వెళ్లినా దళిత బాలికకు న్యాయం జరగలేదన్నారు. ఇప్పుడు ఆ బాలిక మగబిడ్డకు జన్మనిచ్చిందని పేర్కొన్నారు. తల్లీబిడ్డ సంరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలపాలన్నారు. బాధిత బాలికను పరామర్శించేందుకు వెళ్తుంటే తమను అడ్డుకోవడం దారుణమన్నారు. అలాగే అనంతపురంలో ఇంటర్ చదువుతున్న గిరిజన విద్యార్థిని తన్మయిని హత్య చేసినా ఆ కుటుంబాన్ని ఆదుకున్న దాఖలా లేదన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో దళిత సామాజిక వర్గానికి చెందిన ఎంఎస్ రాజు, బండారు శ్రావణి ఎమ్మెల్యేలుగా గెలిచినా దళితుల సంక్షేమం గురించి ఆలోచించడం లేదన్నారు. దళిత సంఘాల ద్వారా రాజకీయంగా ఎదిగిన ఎంఎస్ రాజు అదే దళితులకు అన్యాయం జరుగుతుంటే నోరుమెదపట్లేదని మండిపడ్డారు. ఏడుగుర్రాలపల్లిలో దారుణ ఘటన జరిగితే బాధిత బాలికను పరామర్శించే ఓపిక హోం మంత్రి అనితకి లేదా? అని ప్రశ్నించారు. సోమవారం మడకశిర పర్యటనకు వస్తున్న హోంమంత్రిని అడ్డుకుంటామని అల్టిమేటం జారీ చేశారు. బాధితుల తరఫున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కాగా ఆందోళన చేస్తున్న నాయకులను టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఆందోళనలో వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహులు, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌బాబు నాయక్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాకే శ్రీనివాసులు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు పసులూరి ఓబులేసు, మహిళా విభాగం అనంతపురం నగర అధ్యక్షురాలు సాకే చంద్రలేఖ, యువజన విభాగం అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, యువజన విభాగం అనంతపురం నగర అధ్యక్షుడు శ్రీనివాస దత్త, నగర ఉపాధ్యక్షుడు ఉదయ్, నగర కార్యదర్శి మైను, శింగనమల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆంజనేయులు, నార్పల మండలం దుర్గం సర్పంచ్ సాకే రామాంజినేయులు, మాజీ పట్టణ అధ్యక్షుడు సాకే శివశంకర్, బుక్కరాయసముద్రం సర్పంచ్ పార్వతి, రాప్తాడు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆలమూరు ఓబులేసు, రాంబాబు, మారుతి, జయరాం, నాగేంద్ర, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలి

### - ఏపీఎన్ హెచ్‌ఎం జేఏసీ చైర్మన్ దయామని



అనంతపురం, మేజర్ న్యూస్ : నేడు అనంతపురం జిల్లా ఎన్ జీ ఓ కార్యాలయంలో ఏపీ ఎన్ హెచ్ఎం జేఏసీ జిల్లా చైర్మన్ శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్ హెచ్ ఎం జేఏసీ చైర్మన్ దయామణి మాట్లాడుతూ రాష్ట్రంలో 22వేల మంది నేషనల్ హెల్త్ మిషన్ లో ఉద్యోగులు 186 కేడర్లలో గత దశాబ్దాల కాలంగా అత్యంత తక్కువ వేతనాలతో శ్రమ దోపిడీకి గురవుతున్నారని, ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు మినిమం టైం స్కేలు ఒకే కేడర్ - ఒకే వేతనం అమలు చేయాలని,సమాన సౌకర్యాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల న్యాయమైన హక్కులు సాధనలో ఉద్యోగులంతా భాగస్వామ్యం కావాలని,అవసరమైతే ప్రత్యక్ష పోరాటానికి కూడా సన్నద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్ హెచ్. యం జె.ఏ.సి రాష్ట్ర కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని, కేడర్ ల మధ్య జీతాల వ్యత్యాసాన్ని సవరించాలని అని డిమాండ్ చేశారు.ఏపీ ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సెస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ శిరీష మాట్లాడుతూ 2018 లో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఎం టీ ఎస్ అమలు చేసింది. గాని గత ప్రభుత్వం ఎంటీ ఎస్ అమలుచెయ్యకుండా అన్యాయం చేసింది. ఇప్పటి కూటమి ప్రభుత్వం ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు న్యాయం చెయ్యాలి అని విజ్ఞప్తి చేసినారు. ఎన్ హెచ్ ఎం జేఏసీ జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీధర్ బాబు, అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఎన్ హెచ్‌ఎం జేఏసీ రాష్ట్ర కమిటీ ప్రతినిధులతో చర్చించిన అంశాలు/నిర్ణయాలు ప్రకారం ప్రారంభ తేదీ నుండి అరియర్స్,వార్షిక ఇంక్రిమెంట్లు తక్షణమే అమలు చేయాలని, ఉద్యోగులకు ఐచ్ఛిక బదిలీలు, పరస్పర అంగీకార బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం జేఏసీ ట్రెజరర్ జయవర్ధన రెడ్డి, రాజాక్, సత్యనారాయణ, మణి, సూరి, ఖాదర్, ప్రశాంత్, నారాయణ స్వామి, సాయి ప్రసాద్, సుదర్శన్ రెడ్డి, మారుతి, నాగరాజు, రషీద్, తిరుమలేశ్వరి, జ్యోతి, సునీత, ప్రభావతమ్మ, కుమార్, తిప్పేస్వామి, రాజేష్, రామలింగం, బసవరాజు, సుంకయ్య ఉద్యోగులు పాల్గొన్నారు.